TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 194 శనివారం, మే 30, 2026 పేజీలు :8 వెల.1/-


## ఆర్ఎమ్‌యూకి రైళ్ల తయారీ బాధ్యత..

### ప్రధానికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు..

హైదరాబాద్: కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్(ఖీఓఇ)కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ ఇంటర్‌సిటీ రైళ్లు 20 కోచ్‌ల కాన్ఫిగరేషన్‌తో, ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్, సురక్షితమైన కోచ్ డిజైన్ వంటి ఆధునిక సదుపాయాలను కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వీటిని సాధారణంగా సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాల్లో నడిపిస్తారని తెలిపారు. అలాగే ప్రతి ట్రిప్‌లో చాలా స్టాప్‌లు ఉంటాయని కేంద్ర మంత్రి చెప్పారు.ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఇవి తమ సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు.

అలాగే ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# మద్దతు ధర ప్రకటించిన కేంద్రానిదే కొనుగోలు బాధ్యత

### వడ్లు ఎందుకు కొనరో భాజపా నాయకులను నిలదీయండి

### రైతులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు



ఖమ్మం: కనీస మద్దతు ధరకు రాష్ట్రప్రభుత్వం కొంటున్న ధాన్యాన్ని కేంద్రం ఎందుకు తీసుకోవడం లేదో కల్లాల దారిపట్టిన భాజపా నాయకులను రైతులు నిలదీయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మద్దతు ధర ప్రకటించటంతో సరిపోలేదని, తాము కొన్న ధాన్యాన్ని బాధ్యతగా ఎఫ్‌సీఐ గోదాములకు తరలించాలని రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర మంత్రులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు కట్టకథలు అల్లి సొంతపత్రికలో కథనాలు రాయిస్తారని ఆరోపించారు. మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గార్లపాడులో రైతు పంటచేనులో వ్యవసాయ మోటారుకు ఏర్పాటుచేసిన 7.50 కిలోవాట్ల సౌర ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రైతులు పండించిన 9,214 టన్నుల ధాన్యం తడిసినట్లు గుర్తిస్తే.. ప్రతి గింజను మద్దతు ధరకు కొని బాయిల్డ్ మిల్లులకు తరలించామన్నారు. రూ.5వేల కోట్లతో మక్కలు కొనాలని ఆర్థికశాఖ మంత్రిగా అనుమతి ఇచ్చానని, ఎంఎస్పీ ప్రకటించిన కేంద్రం ఎందుకు ఖరీదు చేయటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కొనే ప్రతిగింజను తీసుకోకుండా భాజపా నాయకులు కల్లాల వద్దకు వస్తే తెలంగాణ రైతులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. పదేళ్ల భారాస హయాంలో కొన్న ధాన్యం కంటే రెండేళ్లలోనే ఎక్కువ కొన్నామని తెలిపారు. అధికారం పోయిందనే ఈర్ష్యతో భారాస నాయకులు ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆరోపించారు.

**సాగుతో పాటు ఆదాయానికి సోలార్ ప్లాంట్లు**


ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తోందని, మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా రూఫ్‌టాప్, వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు మోటారుకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఉచిత విద్యుత్తు, పంట ఉత్పత్తులు పండించుకోవటంతో పాటు విద్యుత్తు ద్వారా ఆదాయం పొందవచ్చని వివరించారు. బోనకల్లు, కొడంగల్‌ను సంపూర్ణ సోలార్ మండలాలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇందిరా మహిళాశక్తి సంఘాలకు 1,000 మెగావాట్ల ప్లాంట్లు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 2023-24లో పీక్ డిమాండ్ 15,000 మెగావాట్లు ఉంటే రెండేళ్లలో 18,542 మెగావాట్లకు చేరుకుందని వెల్లడించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో సీఎండీలు వరుణ్‌రెడ్డి, కృష్ణభాస్కర్, కలెక్టర్ దివాకర పాల్గొన్నారు.

# సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలి




హైదరాబాద్ : ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వార ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని,అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని,అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు,ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు.ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని,వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు.

# యూపీఎస్‌సీని చూసి నేర్చుకోండి..




### నీట్ పేపర్ లీక్‌పై 'సుప్రీం' వ్యాఖ్య


న్యూ ఢిల్లీ, నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. సివిల్స్ పరీక్షలు నిర్వహించే యూపీఎస్‌సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్‌సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది.కోర్టు విచారణకు ఎన్‌టీఏ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు ఏర్పాటైన హైలెవెల్ కమిటీ ఛైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ ఎలా లీక్ అయ్యిందని అన్నారు.ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య తలెత్తిందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలనూ సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది.ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు.

# వందేమాతరంపై మళ్లీ రగడ..

### కేరళ గవర్నర్ అసంతృప్తి



తిరువనంతపురం: కేరళ రాజకీయాల్లో మరోసారి 'వందేమాతరం'పై వివాదం చోటుచేసుకుంది. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో 'వందేమాతరం' గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు.కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ 'వందేమాతరం' గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసింది. దీనిపై గవర్నర్ మాట్లాడుతూ, గవర్నర్ ఎప్పుడు హాజరైనా వందేమాతర గేయాన్ని పూర్తిగానే పాడాల్సి ఉంటుందని అన్నారు. 'గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు' అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తో తాను ఇప్పటికే మాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు.కాగా, ప్రభుత్వ విధానాలపై గవర్నర్ శుక్రవారంనాడు ప్రసంగించిన సమయంలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో ఆలపించకపోవడాన్ని బీజేపీ తప్పుపట్టింది. ఇది లోక్‌భవన్, గవర్నర్‌ను అవమానపరచడమేనని పేర్కొంది. గవర్నర్ ఎప్పుడు హాజరైనా జాతీయగేయం వందేమాతరాన్ని పూర్తి స్థాయిలో వినిపించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత, కాలకూట్టం ఎమ్మెల్యే వి.మురళీధరన్ తెలిపారు. అయితే కేరళ ప్రభుత్వం కేంద్రం ఆదేశాలను పాటించలేదన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సమయంలో ఇలా చేయడం జాతీయగేయానికే అవమానమని విమర్శించారు. వీడీ సతీశ్ సారథ్య లోని యూడీఎఫ్ ప్రభుత్వం జమాతే ఇస్లామి, సీపీఎం అభిప్రాయాలకు తలొగ్గుతోందని ఆరోపించారు. జాతీయగేయం సెక్యులర్ లైన్స్‌లో లేదంటూ ఆ పార్టీలు చేస్తున్న వాదనతో ప్రభుత్వం ఏకీభవించినట్టు స్పష్టమవుతోందని అన్నారు.

# సంపాదకీయం

**శనివారం, మే 30, 2026**

## అమెరికాకు భారత్ స్వీట్ వార్నింగ్

అమెరికా ముందు వంగిపోయాడు. అమెరికా ముందు లొంగిపోయాడు. అమెరికా చెబితే భయపడిపోయాడు.. ఇదిగో ఇలా సాగిపోతుంటాయి నరేంద్ర మోడీ గురించి రాహుల్ గాంధీ చేసే విమర్శలు. కానీ రాహుల్ గాంధీ.. మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. ఈ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చారు. భారత్ అంటే చాలు తల ఎగిరిసే దేశాలను సైతం కాళ్ళ కిందికి తెచ్చుకున్నారు. అందువల్లే అది నచ్చని రాహుల్ గాంధీ.. ఇంకా మిగతా నాయకులు నరేంద్ర మోడీ మీద విమర్శలు చేస్తుంటారుఅమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబీయో ఇండియాకు వచ్చారు. ఇక్కడ రెండు రోజులపాటు ఉన్నారు. రకరకాల సమావేశాలలో పాల్గొన్నారు. కనీసం ఆయనకు ఇండియన్ గవర్నమెంట్ మామూలు వెల్కమ్ కూడా చెప్పలేదు. సిఐ స్థాయి పోలీసు అధికారులతో ఆయనకు వెల్కమ్ చెప్పించింది. ప్రధానమంత్రి వెళ్లలేదు. విదేశాంగ శాఖ మంత్రి కూడా వెళ్లలేదు. ఆ శాఖలో పనిచేసే అధికారులు కూడా వెళ్లలేదు. కేవలం అమెరికా దౌత్య విభాగంలో పనిచేసే వారు మాత్రమే వెళ్లారు. రూబియోకు స్వాగతం పలికారు. భారతదేశం నుంచి వచ్చిన ఈ నిరసనను అమెరికా అంచనా వేయలేదు. రూబియో అయితే అలానే షాక్ లో ఉండిపోయాడు.. పైగా రూబియో కు ఇండియన్ ఫారిన్ మినిస్టర్ జై శంకర్ కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చాడు.. వెనిజులా నుంచి మొదలు పెడితే రష్యా వరకు ప్రపంచంలో ఎక్కడ తక్కువ ధరలో చమురు లభిస్తే అక్కడ కొంటాం. ప్రతి దేశంతో బలమైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తాం. మా మీద పెత్తనం సాగిస్తే అంత గట్టిగా బదులు చెబుతామని" జై శంకర్ చెప్పడంతో రూబియో కు చెమటలు పట్టాయి. చివరికి మన దేశాన్ని వీడి అమెరికాకు వెళ్తున్న సమయంలో కూడా ఆయనకు ఘనమైన వీడ్కోలు లభించలేదు. వీడ్కోలు సమయంలో కూడా సిఐ స్థాయి అధికారితోనే భారత్ సెండాఫ్ ఇచ్చింది. కనీసం మన దేశంలో ఉన్నప్పుడు కూడా చెప్పుకునే స్థాయిలో గౌరవ మర్యాదలు ఇవ్వలేదు భారత్. ఇటీవల కాలంలో ట్రంప్ భారత్ మీద రకరకాల వ్యాఖ్యలు చేశాడు. అందువల్లే భారత్ ఇలా రివెంజ్ తీర్చుకుంది. సింపుల్గా చెప్పాలంటే.. ఇప్పుడు అమెరికా పాకిస్తాన్ కు వంత పాడుతోంది. అమెరికా చరిత్రలో పాకిస్తాన్ ఫేవర్ గా ఉన్న ట్రంప్ లాంటి అధ్యక్షుడిని ఇంతవరకు ప్రపంచం చూడలేదు. ఆ మధ్య మునీర్ పాకిస్తాన్ వెళ్ళాడు. ఏవో రంగురాళ్ల బాక్సులు ఇచ్చాడు. దానికి ట్రంప్ ఆనందం వ్యక్తం చేశాడు. ఇంకేముంది పాకిస్తాన్లో పెట్టుబడులు పెడతాం.. భారీగా తవ్వకాలు జరుపుతాం అని ప్రకటనలు చేశాడు. కానీ ఇంతవరకు ఊదు కాలింది లేదు. పీరి లేచింది లేదు. ఇదే అమెరికా ఇప్పుడు భారత్ మీద రకరకాలుగా మాట్లాడుతోంది. అమెరికాలో భారత్ నుంచి వచ్చిన వారు అక్రమంగా ఉంటున్నారని.. అమెరికా దేశస్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని.. చీప్ లేబర్గా పనిచేస్తున్నారని.. ఇలా రకరకాల విమర్శలు చేస్తున్నారు . ఆమధ్య అమెరికాలో ఒక రాష్ట్రానికి సంబంధించిన సేనేటర్ ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయం గురించి లేకి వ్యాఖ్యలు చేశాడు. అమెరికా వీసాల కోసం గుడికి వెళ్లి రకరకాల పనులు చేస్తారని.. చివరికి బ్లాక్ మ్యాజిక్ కూడా చేపడతారని మండిపడ్డాడు. దీనిపై మన దేశ వ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతమైన విమర్శలు వచ్చాయి. ఇది కేవలం ఎగ్జాంపుల్ మాత్రమే. అప్పట్లో ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడు అయినప్పుడు.. అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఓట్ల కోసం ట్రంప్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా చేశాడు. నరేంద్ర మోడీని అమెరికాకు పిలిపించుకొని హౌడీ మోడీ అనే ప్రోగ్రాం నిర్వహించాడు. దానికంటే ముందు ఇంకా రకరకాల కార్యక్రమాలు జరిపాడు. అటువంటి ట్రంప్ ఇప్పుడు భారత్ అంటేనే మండిపడుతున్నాడు. మధ్యమధ్యలో రంగస్థల నాటక కళాకారుడిగా మోడీ అంటే ఇష్టం.. మోడీ నాకు దగ్గర స్నేహితుడు.. భారత్ అంటే ప్రేమ అంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడు. కానీ వాస్తవంలో మాత్రం వేరే ఉంది. అమెరికాలో స్థిరపడిన భారతీయుల మీద ట్రంప్ ప్రభుత్వం మొదటి నుంచి కూడా ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. ఇక రెండోసారి ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అది మరింత పెరిగింది. ఇటీవల రూబియో ఇండియాకు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడింది. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు తమకు అమెరికానే ఫస్ట్ ఛాయిస్ అంటూ వ్యాఖ్యానించింది. అక్కడే మన విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ఉన్నారు. ఆయన సమయం రాగానే.. సాలిడ్ కౌంటర్ ఇచ్చాడు. మీకు అమెరికా ఫస్ట్ అయితే.. మాకు ఇండియా ఫస్ట్ అంటూ ఓపెన్ గానే కామెంట్ చేశాడు. దీనికి రూబియో ఒకసారిగా షాక్ అయ్యారు. జై శంకర్ నుంచి ఇటువంటి కౌంటర్ వస్తుందని ఊహించలేదు. వాస్తవానికి జై శంకర్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్ట్రీ అయిన తర్వాత ఇండియా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫారిన్ పాలసీలు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా విషయంలో భారత్ ఏ మాత్రం తగ్గడం లేదు. తాజా పరిణామం కూడా దానిని నిరూపించింది. జై శంకర్ సాలిడ్ కౌంటర్ ఇవ్వడంతో అమెరికాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల గ్రీన్ కార్డ్ విషయంలో కూడా అమెరికా లేనిపోని షరతులు విధించింది. దీంతో అమెరికా నిపుణులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. గ్రీన్ కార్డుల విషయంలో అమెరికా ఇలాంటి విధానాలకు పాల్పడతాయి వైద్యరంగం నుంచి మొదలు పెడితే టెక్నాలజీ వరకు నిపుణులు మొత్తం స్వదేశాలకు వెళ్ళిపోతే అప్పుడు అమెరికా పరిస్థితి బిచ్చం ఎత్తుకునే స్థాయికి దిగజారుతుంది. అదే గనుక జరిగితే అమెరికా ప్రపంచ ఆర్థిక శక్తి జాబితా నుంచి పక్కకు తప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే చైనా సవాల్ విసురుతోంది. తయారీ రంగంలో సూపర్ శక్తిగా ఎదిగింది.

**- ఎడిటర్**

# గోల్కొండ నుండి టూంబ్స్ వరకు రోప్ వే...

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)సాధారణంగా రోప్‌వేలు కొండలు, పర్యాటక ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తాయి. కానీ ఇకపై హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ప్రజా రవాణాకు, పర్యాటక రంగానికి ఉపయోగపడేలా సరికొత్త ప్రణాళిక సిద్ధమవుతోంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి మాస్ ట్రాన్సిట్ పద్ధతిలో రోప్‌వేలను అందుబాటులోకి తెచ్చేందుకు వారణాసి నమూనాను ఇక్కడ పరిశీలిస్తున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ దీనికి సంబంధించిన కార్యాచరణను రూపొందిస్తోంది. ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు గాను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఈ ప్రాజెక్టులను నిర్మించాలని భావిస్తున్నారు. నగరంలోని మెట్రో, రైల్వే స్టేషన్ల నుండి సమీప వాణిజ్య, వ్యాపార సముదాయాలకు , పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ ఒక రోప్‌వే సర్క్యూట్ ఏర్పాటు చేయడం ఇందులో కీలకమైన అంశం. నగరంలో తొలుత ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోల్కొండ పక్కనే ఉన్న టూంబ్స్ వరకు సుమారు 2 కిలోమీటర్ల పరిధిలో రోప్‌వే ఏర్పాటుకు హెచ్ఎండీఏ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అక్కడి నుండి జూ పార్క్ వరకు దాదాపు 6 కిలోమీటర్ల మేర ఏరియల్ వ్యూ (ఆకాశ మార్గం) రోప్‌వేతో అనుసంధానం చేసే వీలుంది. ట్యాంక్‌బండ్ నుండి సంజీవయ్య పార్క్ వరకు కూడా రోప్‌వేను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రైవేటు ఆస్తుల పైనుంచి ఈ రోప్‌వే మార్గాలు వెళ్లేటప్పుడు బాధితులకు తగిన పరిహారం అందించేలా పాలసీలో మార్పులు కోరుతూ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం కేంద్ర రక్షణ శాఖ (యాఅ) పరిధిలోని ప్రాంతాల నుండి క్లియరెన్స్ కోసం హెచ్ఎండీఏ ప్రయత్నాలు చేస్తోంది. అక్కడి నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలోనే తొలి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రోప్‌వే వ్యవస్థ వారణాసిలో రూపొందుతోంది. అక్కడ కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ నుండి గోడోలియా చౌక్ వరకు 3.8 కిలోమీటర్ల మేర 5 స్టేషన్లతో పనులు జరుగుతున్నాయి. రోడ్డు మార్గంలో వెళ్తే ట్రాఫిక్ వల్ల 45 నిమిషాల నుండి గంట సమయం పట్టే ఈ దూరాన్ని, రోప్‌వే ద్వారా కేవలం 16 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. దీని ద్వారా రోజుకు 96 వేల మంది ప్రయాణించేలా డిజైన్ చేశారు. హైదరాబాద్‌లో కూడా వానాకాలంలో చిన్న దూరాలకు (2-3 కి.మీ) తీవ్ర ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతుంటాయి. ఇలాంటి తక్కువ దూరాల ప్రయాణానికి రోప్‌వేలు ఎంతో మేలని నిపుణులు చెబుతున్నారు. భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, సామాన్యులకు అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయిస్తే ఈ ప్రాజెక్టు నగరవాసులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది.

గరంలో ప్రతిపాదిత రూట్లు:

గోల్కొండ టు టూంబ్స్: ముందుగా నగరంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోల్కొండ నుంచి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు 2 కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు.

గోల్కొండ నుంచి జూ పార్క్: గోల్కొండ ప్రాంతం నుండి నెహ్రూ జూ పార్క్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర ఏరియల్ వ్యూతో రోప్‌వేలను అనుసంధానం చేసే అవకాశం ఉంది.

ట్యాంక్‌బండ్-సంజీవయ్య పార్క్: హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ట్యాంక్‌బండ్ నుంచి సంజీవయ్య పార్కు వరకు కూడా రోప్‌వే నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి.

ఐటీ కారిడార్: నగరంలోని ఐటీ హబ్ (హైటెక్ సిటీ, గచ్చిబౌలి) ప్రాంతాల్లో కూడా దీని సేవలను వాడుకునే వీలుంది.

అనుమతులు: ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రక్షణ శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ల కొరకు హెచ్ఎండీఏ ప్రయత్నిస్తోంది.

రోప్‌వే వల్ల కలిగే ప్రయోజనాలు:

సమయం ఆదా:

ఇప్పటికే వారణాసిలో రోప్‌వేలు అందుబాటులో ఉండగా.. అక్కడ రోడ్డు మార్గంలో 45 నిమిషాల నుంచి గంట పట్టే ప్రయాణ సమయం.. ఈ రోప్‌వే ద్వారా కేవలం 16 నిమిషాలకే తగ్గిపోతోంది. ఇదే విధంగా హైదరాబాద్‌లో కూడా 2-3 కిలోమీటర్ల తక్కువ దూర ప్రయాణాలకు ఇది ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ట్రాఫిక్, వర్షాల కష్టాలకు చెక్:

హైదరాబాద్ నగరంలో నిత్యం ఉండే ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు, వానాకాలంలో రోడ్లపై నిలిచే నీటి వల్ల పడే ఇబ్బందుల నుంచి వాహనదారులకు పూర్తి స్థాయిలో ఉపశమనం లభిస్తుంది.

సామాన్యుడికి అందుబాటులో:

భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూనే.. టికెట్ రేటును సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచితే ఈ ప్రాజెక్టు అద్భుతమైన విజయం సాధిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సర్కారు దవాఖానాల ఆవరణలో ప్రైవేటు మెడికల్ షాపుల దందా

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మందులు అందించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రధాన సర్కారు దవాఖానాల ఆవరణలో ప్రైవేటు మెడికల్ షాపుల దందా యథేచ్ఛగా సాగుతోంది. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రతిష్టాత్మక ఆసుపత్రులలో టెండర్లు లేకుండానే, లీజు గడువు ముగిసినా పాతవారే దుకాణాలను కొనసాగిస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వైద్యారోగ్య శాఖ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, రోగులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. గాంధీ ఆసుపత్రి ఆవరణలో ప్రస్తుతం మూడు ప్రైవేటు మెడికల్ షాపులు నడుస్తున్నాయి. వీటి లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయింది. నిబంధనల ప్రకారం ప్రతి రెండు, మూడేళ్లకు కొత్తగా టెండర్లు పిలిచి దుకాణాలను కేటాయించాల్సి ఉండగా.. ఇక్కడ గత పదేళ్లుగా టెండర్లు లేకుండానే పాతవారే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ దుకాణాలకు పదేళ్ల క్రితం నామమాత్రపు అద్దెలను నిర్ణయించారు. ఒక్కో షాపు రోజుకు దాదాపు రూ. లక్ష వరకు వ్యాపారం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వానికి చెల్లించాల్సిన నామమాత్రపు అద్దెలను కూడా సకాలంలో కట్టడం లేదు. ఇలా గాంధీ ఆసుపత్రికి రావాల్సిన అద్దె బకాయిలు సుమారు రూ. 3 కోట్ల వరకు పేరుకుపోవడం గమనార్హం. ఒక్కో దుకాణదారుడి నుండి రూ. లక్షల బకాయిలు ఉన్నా వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు ఏటా రోగుల




రద్దీ 20 నుండి 25 శాతం పెరుగుతోంది. దానికి తగ్గట్లుగా బడ్జెట్ నిధుల నుండి మందుల కేటాయింపులు పెరగడం లేదు. ప్రభుత్వం కేవలం 80 శాతం మందులను మాత్రమే సరఫరా చేస్తుండగా, మిగిలిన 20 శాతం అత్యవసర మందులను ఆసుపత్రి బడ్జెట్ నుంచి కొనాల్సి వస్తోందిఅయితే రోగుల సంఖ్యతో పోలిస్తే మందుల సరఫరా తక్కువగా ఉండటం వల్ల, వైద్యులు రాసే అన్ని మందులను ప్రభుత్వ ఫార్మసీలు అందించలేకపోతున్నాయి. వైద్యులు రాసే ఆరు రకాల మందులలో కేవలం నాలుగు లేదా మూడు రకాలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఈ కొరతను ప్రైవేటు వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. రోగులు విధిలేని పరిస్థితుల్లో ఆసుపత్రి ఆవరణలోని ప్రైవేటు షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది. కొందరు వైద్యులకు, ప్రైవేటు మందుల దుకాణాలకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నిమ్స్ ఆసుపత్రిలో ప్రైవేటు మెడికల్ షాపుల నిర్వాహకులు మరింత బరితెగిస్తున్నారు. ఇటీవల నిమ్స్‌లో మందులు కొనడానికి వచ్చిన ఒక యువతి కుటుంబ సభ్యులను, తమ షాపులోనే మందులు కొనాలంటూ ప్రైవేటు దుకాణదారులు ఒత్తిడి తెచ్చారు. దీనిపై ఆమె నిలదీయడంతో సదరు వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. వైద్యులు రాసిన మందులు కాకుండా, తమకు ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే వేరే కంపెనీల (ఫార్ములా) మందులను రోగులకు అంటగడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిమ్స్‌లోకి రోజువారీగా ప్రైవేటు మందుల కంపెనీల ప్రతినిధుల రద్దీ కూడా ఎక్కువగా ఉంటోంది. హార్మోన్ థెరపీ, క్యాన్సర్ , ఇతర ఖరీదైన మందులను భారీ డిస్కౌంట్లతో ఇస్తామని చెప్తూ రోగులతో నేరుగా మట్లాడుతున్నారని, వీరికి కొందరు వైద్యుల సహకారం కూడా అందుతోందని తెలుస్తోంది. ఈ ప్రైవేటు మెడికల్ దందా , అద్దె బకాయిల వ్యవహారం వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి వెళ్లడంతో, ఆయన వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలను ఖాళీ చేయించేందుకు అధికారులు ప్రయత్నించగా, వ్యాపారులు కోర్టు నుంచి 'స్టే' తెచ్చుకున్నారు. అయితే కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించి ఆ స్టేను వెకేట్ చేయించడంలో అధికారులు తీవ్ర జాప్యం వహిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది

# ప్రొఫెసర్ నాగేశ్వర్ వర్సెస్ టిడిపి.

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)టిడిపి మీద వైసిపికి ద్వేషం ఉంటుంది. భారత రాష్ట్ర సమితికి కూడా కోపం ఉంటుంది. రాజకీయంగా ప్రత్యర్థి పార్టీలకు కచ్చితంగా విభేదాలు ఉంటాయి. దీనిని తప్పుగా చూడాల్సిన అవసరం లేదు. తప్పు పట్టాల్సిన అవసరం అంతకంటే లేదు. కానీ రాజకీయ పార్టీల మీద న్యూట్రల్ గా ఉండే విశ్లేషకులకు కోపం ఉండడమే ఇక్కడ అసలైన ఆశ్చర్యం.. ప్రభుత్వపరంగా.. పార్టీలపరంగా తప్పులు జరిగినప్పుడు విశ్లేషకులు వాటిని ఎత్తి చూపించాలి. అవసరమైతే వారు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చెప్పగలగాలి. ఇవి న్యూట్రల్ కోణంలోనే ఉండాలి. అలాకాకుండా వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా విమర్శలు చేస్తేనే విశ్లేషకుల అసలు రంగు బయటపడుతుంది. ఇప్పుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా తన అసలైన రంగును టిడిపి విషయంలో బయటపెట్టుకున్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలకు.. ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసులకు సంబంధించిన వ్యవహారం రాజకీయాలలో మంట పుట్టిస్తోంది.. దీనిని కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు తెలంగాణ, ఆంధ్ర వివాదంగా మార్చారు. దీనిని ఆసరాగా చూపించి కొంతమంది కావాలని భావోద్వేగాలు రెచ్చగొట్టి. వాటి ద్వారా చలికాచుకోవాలని భావిస్తున్నారు. వారు మాట్లాడిన మాటలు.. చేస్తున్న ప్రకటనలు విద్వేషాలను రగిలించే విధంగా ఉన్నాయి. ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలు తప్పు.. వాటిని సమర్థించుకోవడం ఇంకా తప్పు.. పైగా వాటికి ఆంధ్ర తెలంగాణ సెంటిమెంట్ పూయడం మరింత పెద్ద తప్పు. అప్పట్లో వైసిపి పరిపాలన సాగుతున్నప్పుడు రాళ్ల మీద జగన్ తన బొమ్మలు వేసుకున్నాడు. దీనిని తప్పు అని టిడిపి నేతలు ప్రశ్నించారు. ఆ సమయంలో ఒక ఛానల్ లో డిబేట్ కు వెళ్లారు ప్రొఫెసర్ నాగేశ్వర్. ఆ సమయంలో ఆయన ఉల్టా వాదించడం మొదలుపెట్టారు. కరోనా సమయంలో సర్టిఫికెట్ లపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బొమ్మలు వేసుకున్నప్పుడు.. భూములకు పాతే రాళ్ల మీద జగన్ బొమ్మలు వేసుకుంటే తప్పు ఏంటి అని వాదించాడు. హద్దు రాళ్ల మీద బొమ్మలు.. కోవిడ్ సర్టిఫికెట్ మీద నరేంద్ర మోడీ ఫోటోలు ఒకే రకమైనవని ప్రొఫెసర్ నాగేశ్వర్ వాదించడం ఆయన మేధావితనానికి ఒక బలమైన నిదర్శనం. ఇంతకంటే ఎక్కువ దిగజారరు అనుకున్న ప్రతి సందర్భంలోనూ ఆయన దిగజారి నిరూపించుకుంటూనే ఉన్నారని టిడిపి నేతలు అంటున్నారు. నాడు జగన్ బొమ్మల మీద మాట్లాడిన ప్రొఫెసర్ నాగేశ్వర్ మీద టిడిపి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేశారు. దీనిపై ప్రొఫెసర్ నాగేశ్వర్ నారా లోకేష్ ను వ్యక్తిగతంగా కలిశారు.. సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆపాలని లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. దానికి లోకేషన్ నుంచి సానుకూల స్పందన రాలేదని తెలుస్తోంది. అప్పట్నుంచి కడుపు మంటతో ప్రొఫెసర్ నాగేశ్వర్ రగిలిపోతున్నారు.. అందువల్లే టిడిపి మీద ఈ స్థాయిలో మండిపడుతున్నారు. ప్రత్యేక హోదా కంటే పెట్టుబడులు.. కేంద్రం ద్వారా వచ్చే నిధుల కోసమే చంద్రబాబు, నారా లోకేష్ పాటు పడుతున్నారు. ప్రత్యేక హోదా వచ్చే అవకాశం లేదని.. ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని చంద్రబాబు.. లోకేష్ కు తెలుసు.. అందువల్లేవారు నిధుల కోసం.. పెట్టుబడుల కోసం తాపత్రయపడుతున్నారు.. అయితే ప్రత్యేక హోదా విషయాన్ని పదేపదే ప్రస్తావించి టిడిపిని ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇబ్బంది పెడుతున్నారు.. అందువల్లే టిడిపి నాయకులు ఆయన మీద ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు రైల్వే జోన్ విషయంలో కూడా ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలు టిడిపికి ఇబ్బంది కలిగిస్తున్నాయి.. ఏపీకి రైల్వే జోన్ తెచ్చుకోవడం కష్టమైంది.. అది ఇచ్చిన సరే వేస్ట్ అని నాగేశ్వర్ అనడంతో టిడిపికి ఆ మాటలు ఇబ్బందికరంగా మారాయి. మరోవైపు పదేపదే కేంద్రాన్ని నిలదీయాలని టిడిపికి నాగేశ్వర్ పిలుపునివ్వడం.. దానిని వైసిపి నాయకులు తమ కొనుకూలంగా ప్రచారం చేసుకోవడం.. టిడిపిని ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడటంతో.."దేశం" నాయకుల్లో ఆగ్రహం కలిగిస్తోంది. తాజాగా నాగేశ్వర్ కు అనుకూలంగా హైదరాబాదులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ క్రాంతి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆవేశంగా మాట్లాడారు.. చంద్రబాబు నాయుడిని, పవన్ కళ్యాణ్ ను తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని స్పష్టం చేశారు.."జనసేన అధినేతకు డెమోక్రసీ గురించి మాట్లాడే హక్కు లేదు. తెలంగాణ గురించి మాట్లాడే నైతికతలేదు. పూటకు ఒక రంగు మారుస్తాడు. చేగువేరా బొమ్మ పెట్టుకుని గద్దర్ వంటి నాయకుడిని మోసం చేస్తాడు. ఎన్టీఆర్ ను మోసం చేసి.. ఆయన చావు కారణమైన చంద్రబాబుకు సపోర్ట్ చేస్తాడు.. చంద్రబాబు.. పవన్ కళ్యాణ్ జాగ్రత్త.. రజాకార్లను ఉరికించి కొట్టిన గడ్డ ఇది. మీ ఆస్తులు తగలబెట్టడమే కాదు.. మీ అస్తిత్వం కూడా లేకుండా చేస్తాం.. చంద్రబాబు హెరిటేజ్ ను నేటి నుంచి తెలంగాణలో లేకుండా నిషేధిస్తాం".. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడిన మాటలు ఇవి.. ఇంకా చాలానే ఉన్నాయి..

## ఎకరం ఏకంగా 237 కోట్లు...

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)రాయదుర్గం భూములు రికార్డ్ బ్రేక్ చేశాయి. రంగారెడ్డి జిల్లా రాయదుర్గంలో టీజీఐఐసీ భూములు వేలం వేశారు. ఎకరం భూమి రికార్డ్ స్థాయిలో 237 కోట్లు పలికింది. దక్షిణ భారత దేశంలోనే ఆల్ టైమ్ రికార్డ్ ఇది. సర్వే నంబర్ 83/1 లోని 6 ఎకరాల 29 గుంటల భూమికి వేలం నిర్వహించారు. మొత్తం వేలం విలువ రూ.1490 కోట్లు అని అధికారులు తెలిపారు. ఇక గతేడాది ఇదే ప్రాంతంలో ఎకరం భూమి ధర రూ.177 కోట్లు పలికింది. 7.67 ఎకరాల భూమి వేలం వేయగా ఈ రికార్డ్ ధర పలికింది. 7 ఎకరాలకు మొత్తం 1357.59 కోట్లు ఆదాయం ఆర్జించింది టిజిఐఐసి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గంలో టిజిఐఐసి (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) భూములు వేలం వేశారు. టిజిఐఐసి నిర్ణయించిన కనీస ధర 139 కోట్ల రూపాయలు కాగా వేలం ముగిసే సమయానికి అది దాదాపు 237 కోట్లకు చేరింది. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది

# మహానాడుకు దీటుగా వైసీపీ కార్యక్రమం

గుంటూరు మే 29,తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కొనసాగుతోంది. అయితే టిడిపి మహానాడు ను దెబ్బతీయాలని చూసారు జగన్మోహన్ రెడ్డి. మీడియా వాచ్ మొత్తం మహానాడు పై ఉంటుందని గ్రహించి.. అదేరోజు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. తద్వారా మీడియా దృష్టి కొంతవరకు మరల్చవచ్చు అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. కానీ అది అంత సులువు కాదని తేలిపోయింది. ఎందుకంటే కేవలం అనుకూల మీడియా తప్ప.. మిగతా మీడియా దృష్టి అంతా మహానాడు పైనే ఉంచింది. గతానికి భిన్నంగా మహానాడు నిర్వహించడం? దానిని హైబ్రిడ్ అనే పేరు పెట్టడం ద్వారా.. అందరి దృష్టి అటువైపు వెళ్లేలా చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి పనిగట్టుకుని టిడిపి మహానాడు నిర్వహించిన రోజే పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం వెనుక పక్కా ప్లాన్ ఉందన్నది ఇట్టే తెలిసిపోతోంది. కానీ దానిని చిత్తు చేశారు చంద్రబాబు.సాధారణంగా మహానాడు అంటేనే మిగతా రాజకీయ పక్షాలకు ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నందమూరి తారక రామారావు ఈ క్షణం మహానాడు ప్రారంభించారో తెలియదు కానీ.. పార్టీ అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా అక్కడ చర్చలు జరగడం.. సామాన్య కార్యకర్త నుంచి అధినేత వరకు అక్కడ కలుసుకోవడం.. యువతతో పాటు మహిళలకు ప్రత్యేక స్థానం ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పైగా అక్కడ ఆతిథ్యం, భోజన ఏర్పాట్లు అన్ని ప్రత్యేకమే. కానీ వాటిని పక్కన పెట్టి నిన్న హైబ్రిడ్ విధానంలో మహానాడు ఏర్పాటు చేశారు. దీంతో అందరి అంచనాలు హైబ్రిడ్ మహానాడు పై ఉండేవి. జాతీయ మీడియా సైతం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి ప్లాన్ చేసినట్లు తెలుస్తోందిఏదైనా ఒక పార్టీ భారీ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రత్యర్థి పార్టీ వాటి జోలికి పోదు. చాలా సైలెంట్ గా ఉండి గమనిస్తుంది. అయితే హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు పై భారీ హైప్ ఏర్పడింది. ఎలా నిర్వహిస్తారు అనే సందిగ్ధం అన్ని పార్టీల్లో ఉండేది. జాతీయ స్థాయిలో సైతం ఇది చర్చకు దారి తీసింది. కచ్చితంగా ఇది తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో సైతం మంచి పేరు తీసుకొస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షిస్తుందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి వైసీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకటి మీడియా ఒకే స్టాండ్ లో ఉండకుండా చూసుకోవడం.. ఇంకొకటి సొంత పార్టీ నేతల్లో అభద్రతాభావం రాకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతోనే..



హైబ్రిడ్ మహానాడుకు ధీటుగా వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు అనేది పొలిటికల్ వర్గాల్లో వస్తున్న ఒక మాట. అందులో ఎంత నిజం ఉందో చూడాలి.. మిగతా ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు అవుతుంటాయి. అందులో కొన్ని మాత్రమే సక్సెస్ అవుతాయి. ఇటువంటి సక్సెస్ పార్టీల్లో తెలుగుదేశం ఒకటి. ఆ పార్టీకి విజయాలు కొత్త కావు. అపజయాలు కొత్త కావు. సంక్షోభాలు కొత్త కావు. ఎలాంటి పరిస్థితినైనా తట్టుకొని నిలబడగలిగిన పార్టీ తెలుగుదేశం. అయితే నిన్ననే ఒక సక్సెస్ సాధించింది. పశ్చిమ ఆసియా ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ పై పడుతున్న తరుణంలో.. పొదుపు పాటించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో.. భౌతిక మహానాడు ను రద్దు చేశారు చంద్రబాబు. హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేశారు. అయితే చెప్పేందుకు కాస్త వెరైటీగా ఉన్నా.. అది సాధ్యమేనా? అనే ప్రశ్న ఉత్పన్నం అయ్యింది. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. క్రమశిక్షణతో హైబ్రిడ్ మహానాడు ను విజయవంతంగా పూర్తి చేశారు తొలిరోజు. రెండో రోజు కూడా ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగుతోంది మహానాడు. దేశంలో మిగతా ప్రాంతీయ పార్టీలు సైతం తెలుగుదేశం పార్టీని అభినందించక తప్పదుపార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. అది కూడా గతానికంటే భిన్నం. యువతతో పాటు మహిళలకు ప్రాధాన్యమిచ్చి.. వారిని వక్తల జాబితాలో చేర్పించి మాట్లాడించిన తీరు మాత్రం అభినందనీయం. మహానాడు ను చూస్తుంటే.. అక్కడి నాయకుల ప్రోత్సాహాన్ని చూస్తుంటే.. మరో నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీకి నాయకత్వం లోటు లేనట్టే. అంతలా ప్రభావం చూపింది మహానాడు. ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 1800 క్లస్టర్లకు పైగా ఏర్పాటు చేసి.. లక్షలాదిమంది కార్యకర్తలతో మమేకమై మహానాడు నడిపించిన తీరు మాత్రం అద్భుతమే. ఈ హైబ్రిడ్ మహానాడులో మరో ప్రత్యేకత ఉంది. అదే మహిళలకు 33% రిజర్వేషన్ల ప్రకటన. మహానాడు అంతా ఒక ఎత్తు.. ఆ ప్రకటన మరో ఎత్తు అన్నట్టు ఉంది. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మంది మహిళలకు టికెట్లు ఇస్తామని లోకేష్ చేసిన ప్రకటన మహిళా లోకాన్ని ఆకట్టుకుంది. మహిళా థీమ్ తో సాగిన ఈ మహానాడు.. అదే తీరుతో కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఇక మహిళలదే అన్నట్టు పరిస్థితి ఉంది. యువతకు సైతం ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడులో హాజరైన ప్రతి ఒక్కరు నాలుగు పదుల వయసులోని వారు కావడం గుర్తించాల్సిన అంశం. టిడిపి నాయకత్వం ఏ ఆలోచనతో ఈ హైబ్రిడ్ మహానాడు ను ఏర్పాటు చేసిందో.. ఆ టార్గెట్ ను చాలా సులువుగా అందుకుంది.

# కిం కర్తవ్యం... జగన్ ఆలోచన

విజయవాడ, మే 29, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ఇంచార్జిల పనితీరుపై పార్టీ లోపలే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 175 నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించినప్పటికీ, అందులో చాలామంది యాక్టివ్‌గా పని చేయడం లేదనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక స్థాయిలో క్యాడర్‌తో మమేకం కావడం లేదని, ప్రజల్లో కనిపించే కార్యక్రమాలు కూడా తగ్గిపోయాయని విమర్శలు వస్తున్నాయి.2024 ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది నాయకులు కొంత నెమ్మదించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఉండటంతో అప్పటి వరకు వేచి చూద్దామనే ఆలోచనలో కొందరు ఉన్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఈ ధోరణిపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీకి కీలక పరీక్షగా ఆయన చూస్తున్నారని అంటున్నారు.స్థానిక ఎన్నికల్లో అధికార కూటమికే ఎక్కువ ప్రభావం ఉంటుందని భావిస్తూ కొందరు వైసీపీ నేతలు పోరాటానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ , జనసేన భారతీయ జనతా పార్టీ కలిసి అధికారంలో ఉండటంతో కూటమికి బలం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారట. ఈ కారణంగా అనవసరంగా ఫీల్డ్‌లోకి దిగి ఇబ్బందులు ఎందుకు తెచ్చుకోవాలనే లెక్కల్లో కొందరు ఇంచార్జిలు ఉన్నారని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.అయితే జగన్ మాత్రం స్థానిక ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ ఏకగ్రీవాలు జరగకుండా చూడాలని, ప్రతి చోట పార్టీ జెండా ఎగరాలని ఆయన పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా ఏదైనా చోట ప్రత్యర్థి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైతే దానికి సంబంధిత ఇంచార్జినే బాధ్యుడిగా పరిగణిస్తానని జగన్ హెచ్చరించినట్లు తెలుస్తోంది.స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కూడా ఆయన సూచించారట. ఈరోజు స్థానిక స్థాయిలో బలపడితేనే రేపటి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ప్రయోజనం ఉంటుందని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఇంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఇంచార్జిలు ఇప్పుడు ఒక్కసారిగా అలర్ట్ అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.మరోవైపు స్థానిక ఎన్నికల్లో పార్టీ ప్రదర్శన బలహీనంగా ఉన్నా లేదా కొన్ని చోట్ల ఏకగ్రీవాలు ఎక్కువగా జరిగినా అది నేరుగా ఇంచార్జిల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీని సమర్థంగా ముందుకు నడిపే సామర్థ్యం లేదని భావిస్తే కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వొచ్చనే చర్చ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు వైసీపీ ఇంచార్జిలకు పెద్ద పరీక్షగా మారనున్నాయి. జగన్ పెట్టిన ఈ టెస్ట్‌లో ఎవరు సక్సెస్ అవుతారు, ఎవరు వెనుకబడతారు అన్నది వచ్చే నెలల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# క్లీన్ గోదావరి అడుగులు

రాజమండ్రి, మే 29, వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పవిత్ర గోదావరి నదితోపాటు రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు అత్యున్నత స్థాయి 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మంగళవారం రాత్రి ఈ ఆదేశాలు వెలువడ్డాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం పర్యటనలో గోదావరి కాలుష్యాన్ని ప్రత్యక్షంగా చూసిన ఉప ముఖ్యమంత్రి పవన్ చలించిపోయారు. ఏడాదిలో పుష్కరాలు జరుగుతుండగా, నదిలో కలుషిత జలాలు కలపకుండా ఆపలేకపోతున్నారని అధికారులపై డిప్యూటీ సీఎం సీరియస్ అయ్యారు. దీంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని చెబుతున్నారు. . రెండు రోజుల పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి మధ్యలో ఉన్న నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పరిశ్రమల నుంచి వస్తున్న ప్రమాదకర రసాయన వ్యర్థాలు, నగరంలోని మురుగునీటిని శుద్ధి చేయకుండా నేరుగా పవిత్ర గోదావరిలో కలపడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులు తాము మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావనతో వెళ్లకూడదు. ప్రతి ఒక్కరికీ పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలగాలి' అనే అభిప్రాయంతో నదీ కాలుష్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గోదావరి నది దుస్థితిపై తీవ్రంగా చలించిపోయిన పవన్ కళ్యాణ్, రాజమండ్రిలోనే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, తక్షణమే అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ అత్యున్నత స్థాయి కమిటీకి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కమిటీలో ఇతర కీలక సభ్యులుగా పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్య శాఖల కమిషనర్లు ఉంటారు. అదేవిధంగా రాష్ట్ర టూరిజం అథారిటీ సీఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్, జలవనరుల శాఖ ఈఎన్సీ, గ్రామీణ నీటి సరఫరా ఈఎన్సీ, క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ మిషన్ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారు. గోదావరి పరివాహక జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు కూడా ఇందులో సభ్యులుగా వ్యవహరిస్తారు. సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ తో గోదావరికి కొత్త కళ తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కృతనిశ్చయంతో ఉన్నారని అంటున్నారు. . ప్రతి 15 రోజులకు సమీక్ష ఇక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించేలా విధులను ఖరారు చేశారు. 15 రోజులకు ఒకసారి కమిటీ తప్పనిసరిగా సమావేశమై పనుల ప్రగతిని సమీక్షించాలని సూచించారు. గోదావరితో పాటు ఇతర నదుల్లోకి కాలుష్యం ఎక్కడెక్కడ నుంచి చేరుతుందో క్షేత్రస్థాయిలో గుర్తించాలని దిశానిర్దేశం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సూచనల ప్రకారం మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా శాశ్వత పర్యావరణ రక్షణ చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన నదీ జలాలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అడుగులు వేస్తోందని తాజా నిర్ణయాల ఆధారంగా విశ్లేషిస్తున్నారు.

# ఏపీకి రాహుల్



విజయవాడ, మే 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా పునర్వైభవం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నాల్లో భాగంగా.. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ( త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్స్‌లో కాక రేపుతోంది. రాహుల్ గాంధీ పర్యటనను పురస్కరించుకుని రాష్ట్రంలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించడానికి కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహాలు షురూ చేశాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ, రాబోయే స్థానిక సంస్థల.. పంచాయతీ, మున్సిపల్, జెడ్పీటీసీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడమే ఏకైక మార్గమని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. రాహుల్ గాంధీ స్వయంగా రంగంలోకి దిగడం ద్వారా క్షేత్రస్థాయి నాయకులలో, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, తద్వారా స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వొచ్చని కాంగ్రెస్ గట్టి ప్లాన్ వేసింది.రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న ప్రస్తుత తరుణాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మరియు వైఎస్సార్ అభిమానులను తిరిగి హస్తం గూటికి చేర్చడమే రాహుల్ గాంధీ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. జగన్ కంటే వైఎస్ షర్మిలకే వైఎస్సార్ అసలైన రాజకీయ వారసత్వం ఉందనే మెసేజ్‌ను ఈ బహిరంగ సభ వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లనున్నారు.రాహుల్ గాంధీ ఏపీ పర్యటనలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని కాంగ్రెస్ ప్రధాన అస్త్రాలుగా ఎంచుకోనుంది. ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకత వంటి కీలక సెంటిమెంట్ అంశాలపై రాహుల్ గాంధీ ఈ వేదిక నుండి గళం విప్పనున్నారు.

# ఏపీ పాలిటిక్స్ లో బిగ్ చేంజ్

విజయవాడ, మే 29, రాజకీయం అంటే టాప్ లెవెల్ లో సాగేది. అంతా అంతపురం రహస్యాల మాదిరిగా ఉండేది. కోటలూ కోటరీలు అగ్ర నాయకుల మంతనాలు అక్కడే నిర్ణయాలు వాటిని అమలు చేయమని పై నుంచి దిగువ దాకా ఆదేశాలు. దాంతో రాజకీయం రక్తి కట్టేది. అంతా బాగానే సాగిపోయేది. రాజకీయ అధినాయకత్వాలు సైతం తమ చుట్టూ నలుగురుని ఉంచుకుని వారితోనే పార్టీ అంతా అనుకుంటూ పోతే అది ఇంకా బాగుండేది. కానీ కాలం మారుతోంది. అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. రాజకీయం అంటే పైన కాదు కిందకు చూడు అంటోంది లేకపోతే పునాదులు సైతం కూలి మొత్తం రాజకీయమే కుప్ప కూలుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. అలాంటి ఉదంతాలు ఉదాహరణలు ఏపీలోనూ దేశంలోనూ చాలా చోట్ల జరిగాయి. ఆ బాధిత రాజకీయాన్ని చూసి అంతా ఇపుడు సర్దుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అయినా కార్యకర్తలే ముఖ్యం. వారే జీవ గర్ర. ఒక విధంగా చెప్పాలీ అంటే రాజకీయ పార్టీ అనే భవనానికి పునాదులు పైన ఎక్కడో లేవు. అవి భూతలం మీదనే ఉన్నాయి. గ్రౌండ్ లెవెల్ లోనే ఉన్నాయి. అక్కడ కనుక పటిష్టంగా లేకపోతే ఎంతటి భవనం అయినా కుప్ప కూలుతుంది. ఇది అవగతం అయిన రాజకీయ పార్టీలు ఇపుడు అంతా కిందకే చూస్తున్నాయి. క్షేత్ర స్థాయికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. కార్యకర్తే మాకు కావాలి అని నినాదాలు ఇస్తున్నాయి. ఏపీలో తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలలో ఇపుడు కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత దక్కుతోంది. తెలుగుదేశం పార్టీలో సగటు కార్యకర్తలకు పొలిట్ బ్యూరో వంటి అత్యున్నత విధాయక మండలిలో చోటు కల్పించి తెలుగుదేశం తానేంటో నిరూపించుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే పెద్ద పీట అని మాటలకే చెప్పడం కాదు చేతలలోనూ నిరూపించుకుంది. పార్టీలో కీలక పదవులు వారికే దక్కుతున్నాయి. నామినేటెడ్ పదవులు వారికే ఇస్తున్నారు. అంతే కాదు మంత్రుల దాకా కొత్త వారికి చాన్స్ ఇస్తూ టీడీపీలో ఒక కొత్త విప్లవానికి నాంది పలికింది. రానున్న కాలంలో కొత్త నాయకత్వం రావాలన్న పార్టీకి విజయాలు దక్కాలన్నా కూడా క్యాడర్ నుంచే అన్నది టీడీపీ అర్ధం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు అని చెప్పాల్సిందే. 2024 ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీని పట్టించుకోక్పోవడం వల్ల ఎంతటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందో వైసీపీ కంటే ఎవరికీ ఎక్కువగా తెలియదు అని చెప్పాలి. అందుకే వైసీపీ ఎన్నికల అనంతరం కార్యకర్తల జపం చేస్తోంది. వైసీపీ 2.0లో కార్యకర్తలకే పెద్ద పీట అని అధినాయకత్వం పదే పదే చెప్పడం వెనక కూడా ఈ మూల సూత్రమే దాగి ఉంది. అధినాయకుడికి ఎంతటి ఇమేజ్ ఉన్నా గ్రౌండ్ లో పనిచేసేది క్యాడర్ మాత్రమే అని వారికి అసంతృప్తి కలిగి అలిగి దూరం వెళ్తే పార్టీ పుట్టె మునుగుతుందని అనుభవం పూర్వకంగా తెలుసుకున్న వైసీపీ దిద్దుబాటు చర్యలకు దిగుతోంది. అందులో భాగమే బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయడంతో పాటు పనిమంతులకు పార్టీలో కీలక స్థానాలు కల్పిస్తమని చెబుతోంది. అలా వైసీపీ బూత్ లెవెల్ కార్యకర్తలే మార్గదర్శకులు అంటోంది. తరచుగా మీడియాలోనూఎక్కువగా వినిపించే పేరు. ఇక్కడున్న సంక్లిష్ట రాజకీయాలే దీనికి కారణం. సాధకులతో సేన : ఇక ఏపీలో మరో కీలక పార్టీ జనసేన సాధకులతో పార్టీని కొత్త పుంతలు తొక్కిస్తోంది. ఉద్యమి సాధక్ అంటూ జనసేన కొత్త అంగాలను నిర్మించింది. వీరంతా కూడా గ్రౌండ్ లెవెల్ నుంచి వచ్చిన వారే కారణం. అధినేత పవన్ సైతం సాధకులే పార్టీకి వెన్నెముక అని స్పష్టంగా చెప్పారు. వారి సేవలను పార్టీ వినియోగించుకుంటుంది అని కూడా భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే సాధకులకు గుర్తింపు కచ్చితంగా ఉండేలా జనసేనలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. మొత్తం మీద చూస్తే రాజకీయం మారుతోంది. పక్క ఉన్న అగ్ర నేతలను చూసి ధీమా పడే రోజులు పోయాయి. వారే పార్టీ అనుకుని నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుంటే బొక్క బోర్లా పడతామన్నది కూడా పార్టీలకు అర్థం అయింది. దాంతో కష్టించి పనిచేసే కార్యకర్తలకు ఇపుడు మంచి రోజులు వస్తున్నాయని అంటున్నారు. అంతే కాదు వీరి నుంచి రాబోయే కాలానికి కాబోయే నాయకులు పుట్టుకుని వస్తారని కూడా చెబుతున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్న పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేక ధ్యాన కార్యక్రమం... .

నంద్యాల ,జిల్లా పోలీసులు నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతతతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పిజి కాలేజ్ ఆడిటోరియంలో పోలీసు సిబ్బంది కోసం "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" (ధ్యాన) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తూ తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీసులకు ఇటువంటి ధ్యాన మరియు యోగా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధ్యానాన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల జీవితంలో ఖచ్చితంగా సానుకూలత (పాజిటివ్‌నెస్) పెరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవలి పరిశోధనల ప్రకారం, మెడిటేషన్ ద్వారా మన ఆలోచనా విధానాన్ని (ఒష్ట్రనీబీణష్ట్రబి

**జీవనశైలిలో మెడిటేషన్‌ను భాగం చేసుకోవాలని సూచన... .**

**ధ్యానం శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది....**

**మూడురోజుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి... .**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

ఖతీనీఇవబబ) కూడా సానుకూలంగా మార్చుకోవచ్చని, దీనివల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని,అందరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని ఒక భాగం చేసుకోవాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ,తడిసిన ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, తూకం వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్తాల వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఈ సారి వరి దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు రాక పెరిగిందని, జిల్లాలో గురువారం వరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి దాకా 80 శాతం కొనుగోలు చేశామని తెలిపారు. డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేసేలా మండలాలకు ప్రత్యేక అధికారులు,అన్ లోడింగ్ వద్ద అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ పై ప్రతి రోజు ఉదయం అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో కొంత వర్షం కురిసిందని, దీంతో తాను తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపరల్ పార్క్, గోదాములకు తరలించి, అక్కడ అన్ లోడింగ్ చేయిస్తున్నామని, హమాలీలకు నీరు,ఆహారం అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

# రైతు కమిషన్ చైర్మన్ వ్యాఖ్యలపై హరీష్‌రావు ఫైర్..ఉచిత కరెంట్ ఎగ్గొట్టేందుకేనని ఆరోపణ



హైదరాబాద్ : రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్సీ ఎదుట కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మాజీ మంత్రి, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. అమెరికా వేదికగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడతారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని, కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లలోకి నెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని అటకెక్కించారని, రైతు బంధు బంద్ చేశారని, పంట బోనస్ బోగస్ చేశారని మండి పడ్డారు. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారు. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని విమర్శించారు.ఇవి చాలదన్నట్లు కేసీఆర్ ఎంతో శ్రమించి అమలు చేసిన 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. కరెంట్ కోతలతో, రైతులకు వాతలు పెట్టాలని చూస్తున్న రేవంత్ కుట్రలను యావత్ తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు.

# కల్తీ మద్యం సేవించి 12 మంది మృతి..

## కొందరి పరిస్థితి విషమం

ముంబై: కల్తీ మద్యం సేవించి 12 మంది మరణించారు. అస్వస్థత చెందిన మరి కొందరి వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉన్నది. కల్తీ మద్యానికి సంబంధించి 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పూణే, పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు కల్తీ మద్యం తాగారు. తీవ్ర అస్వస్థతకు గురై 12 మంది మరణించారు. పింప్రి-చింఛ్వాడ్‌లోని ఫుగెవాడి ప్రాంతంలో ఏడుగురు, హడప్సర్‌లోని ససనే నగర్, కాలేపడల్ ప్రాంతానికి చెందిన మరో ఐదుగురు చనిపోయారు. అనారోగ్యం పాలైన మరికొందరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ సంఘటనపై స్పందించారు. సమగ్ర విచారణ చేయాలని పూణే, పింప్రి-చింఛ్వాడ్ పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కల్తీ మద్యం నెట్‌వర్క్‌ను అధికారులు గుర్తించారని, దీంతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశమున్నదని వివరించారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ధర్నా

## పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్

జూలూరుపాడు, మే 29 : కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జూలూరుపాడు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ?ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 12 ఏళ్లుగా పేద,



మధ్యతరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాలు మోపుతోందని విమర్శించారు. పెట్రోలు, డీజీలు, గ్యాస్‌తో పాటు బస్సు, రైల్వే, విమాన ఛార్జీలను సైతం విపరీతంగా పెంచేసిందని మండిపడ్డారు.నిత్యం వాడే కిరాణా సరుకులు, మందులు, చివరకు వ్యవసాయానికి అవసరమయ్యే ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ధరలను కూడా పెంచి సామాన్యుడి నడుము విరిచిందని, ఇది నరేంద్ర మోడీ దుర్మార్గపు పరిపాలనకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు విశ్వ గురువు అని గొప్పలు చెప్పుకుంటూ, మరోవైపు ప్రజల జీవితాలను నరకప్రాయం చేస్తూ మానసిక వేదనకు గురిచేయడం ఏ మేరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని, సామాన్య ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడకుండా ఉండేందుకు, మతోన్మాదాన్ని, ఘర్షణలను రెచ్చగొడుతూ అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. అనంతరం తాసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాయల సిద్దు, లింగాల వీరభద్రం, కుంచపు జమలయ్య, బోడా సుందర్, పైదా వెంకటేశ్వర్లు, బానోతు హనుమంతరావు, బానోతు ఈరు, జి.కృష్ణ, కల్తీ శేఖర్, వి.దశరథ్, వి.కోటియా, మలకం సతీష్, నవీన్, జేతారాం, పి.సిద్దిక్, భిక్షమయ్య పాల్గొన్నారు.

# 'రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం'

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల అగచాట్లు

## దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎదురు చూస్తున్న ప్రజలు

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, మే 29 : దేశంలోనే కేంద్ర పూల్ కు అత్యధికంగా ధాన్యాన్ని అందించిన రాష్ట్రంగా తెలంగాణను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్ వన్ స్థానంలో నిలబెడితే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా వంచిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం కోదాడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నేడు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నెలల తరబడి టోకెన్ల కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ఊదరగొట్టి తీరా అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకే ఇస్తామని కొర్రీలు పెట్టి రైతన్నను పచ్చిగా మోసం చేయడంలో కాంగ్రెస్ నంబర్ వన్ స్థానంలో నిలబడిందని ఎద్దేవా చేశారు. పక్క రాష్ట్రం కంటే రెండు బస్తాలు ఎక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ చెప్పడం విడ్డూరంగా ఉందని,



క్లాసులో అందరికంటే చివరగా వచ్చిన వాడితో తనని తాను పోల్చుకోవడం లాంటిదని, కాగితాల్లోనే ఆయన నంబర్ వన్ అని పేర్కొన్నారు.అకాల వర్షానికి ధాన్యం తడిసి రైతులు దైన్యంగా చూస్తున్న పరిస్థితుల్లో కొనుగోలు చేయలేని దగా ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు..తరుగు పేరుతో రైతులను నిలువెల్లా దోచుకుంటున్నారని, జూన్ 1 లోగా కొనుగోలు ముగించాలని డెడ్‌లైన్ పెట్టడం దేనికి సంకేతం అని, అప్పటికి బోర్డు తిప్పేసి మిగిలిన ధాన్యాన్ని దళారులకు, మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకునేలా చేయాలనుకోవడం రైతులను మోసం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు. కోదాడ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు మట్టి, ఇసుక, భూ కబ్జాలకు పాల్పడుతుంటే మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి వారికి వెన్నుదన్నుగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రం ఆవిర్భవించక ముందు ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం 14వ స్థానంలో ఉంటే ఉద్యమ నేత కేసిఆర్ పకడ్బందీ ప్రణాళికతో దేశంలో అగ్రస్థానానికి చేర్చారని కొనియాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఏడాదిలోనే ఏకంగా 1.41 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించిన విషయాన్నిఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కొవిడ్ లాంటి సంక్షేమ సమయంలో కూడా రికార్డ్ స్థాయిలో ధాన్య సేకరణ జరిగిందన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ధాన్యం కొనుగోలు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి రూ.26 వేల కోట్లు జమైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారుల పాలు చేయకుండా నేరుగా తమ గ్రామాల పరిధిలోనే అమ్ముకునేలా ఐకెపిల ద్వారా 7 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. ధాన్యం నిల్వకు వందల కోట్లతో గోదాములు నిర్మించారన్నారు. రెండున్నర సంవత్సరాల దగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌లోకి ఎలా వచ్చారో చెప్పిన బంగ్లాదేశీ అక్రమ వలసదారులు



కోల్‌కతా, మే 29: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బంగ్లాదేశీ అక్రమ వలసదారుల కంటిమీద కునుకు లేకుండా పోయింది. అరెస్టుల భయంతో అక్రమ వలసదారులు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే నిత్యం వందల మంది సరిహద్దు ప్రాంతాలు, ఇండియా నుంచి బంగ్లాదేశ్‌కు వెళ్లే మార్గాలకు చేరుకుంటున్నారు. ఇండియా టుడే కథనం మేరకు.. బంగ్లాదేశ్ తిరిగి వెళ్లిపోవటానికి ప్రయత్నిస్తున్న అక్రమ వలసదారులు మీడియాతో మాట్లాడుతూ దేశంలోకి ఎలా వచ్చారో చెప్పారు.కొంతమంది తాము నదులు దాటి భారత దేశంలోకి ప్రవేశించామని చెప్పారు. మరి కొంతమంది తాము మధ్యవర్తుల ద్వారా ఇండియాలోకి వచ్చామన్నారు. చీకటిలో సరిహద్దులు దాటి దేశంలోకి ప్రవేశించామని తెలిపారు. మధ్యవర్తుల సాయం ఉంటే 10 నిమిషాల్లో దేశంలోకి ప్రవేశించవచ్చని ఓ అక్రమ వలసదారుడు మీడియాకు తెలిపాడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో పని చేసే కొంతమంది కార్యకర్తల సాయంతో తాము భారత దేశంలోకి వచ్చామని, వారే తమకు అన్ని డాక్యుమెంట్లు తయారు చేసి ఇచ్చారని వెల్లడించారు.ఆ డాక్యుమెంట్ల కారణంగా తాము భారత్‌లో పలు పథకాల ద్వారా డబ్బులు పొందామని, ఓట్లు కూడా వేశామని చెప్పారు. బంగ్లాదేశ్‌లోని కుస్తియా జిల్లాకు చెందిన ఓ కార్పెంటర్ మాట్లాడుతూ.. 'నేను ఇండియాలోకి రావడానికి మధ్యవర్తికి 7 నుంచి 8 వేల రూపాయలు ఇచ్చాను. ఆ మధ్యవర్తి బీఎస్ఎఫ్ కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తుంటాడు. రాత్రి పూట బీఎస్ఎఫ్ సిబ్బంది లేని సమయంలో పెద్ద సంఖ్యలో జనాలను ఇండియాలోకి పంపుతాడు' అని చెప్పాడు. తాను ఏజెంట్‌కు 20 వేల రూపాయలు ఇచ్చి భారత్‌లోకి వచ్చానని బెంగళూరులో ఉంటున్న ఓ అక్రమ వలసదారుడు మీడియాతో చెప్పాడు.

# ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్




కుభీర్ : ఆడపడుచుల పెళ్లిళ్లకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ( సూచించారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ఆయా గ్రామాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 160 దరఖాస్తులకు క్లియరెన్స్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో భీమేష్, స్థానిక సర్పంచ్ కందూరి సాయినాథ్, నాయకులు బోయిడి విట్టల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారుతి, ఆయా గ్రామాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


# ఇండియాలో నాకు ఫాలోవర్లు ఎక్కువే: బెంజిమన్ నెతన్యహూ



న్యూఢిల్లీ: ఇండియాలో తనకు మద్దతు ఎక్కువగా ఉందని, ఫాలోవర్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ తెలిపారు. ఇజ్రాయిల్, ఇండియా మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఆయన మాట్లాడారు. ప్రాంతీయ వ్యూహాత్మకం, కూటమి, టెక్నాలజీ వృద్ధిపై ఆయన ఓ మీటింగ్‌లో మాట్లాడుతూ.. భారత్ తమకు కీలకమైన భాగస్వామి అన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలు ఇజ్రాయిల్‌ను వేరుగా చూస్తున్నాయని ఆరోపించారు. కానీ భారత్‌లో మాత్రం తమకు మంచి గుర్తింపు ఉన్నట్లు నెతన్యహూ చెప్పారు.భారత్‌లో ఇజ్రాయిలీలకు అమితమైన ప్రేమ ఉందని, నిజంగా ఎక్కువగా అభిమానిస్తారని, ఇతర దేశాల కన్నా ఇండియాలో తనకు ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నట్లు నెతన్యహూ తెలిపారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రాంతీయ శక్తులతో స్నేహ హస్తాన్ని చాచేందుకు ఇజ్రాయల్ ప్రయత్నిస్తున్నది. ఈ సందర్భంగా నెతన్యహూ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. భారత్‌ను గొప్ప శక్తిగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యూ పోల్చారు. పశ్చిమాసియా దేశాలతో ఉన్న పరిస్థితిని మరింత బలోపేతం చేయాలన్నారు.వివిధ దేశాలతో భాగస్వామ్యాన్ని పంచుకోవాలని భావిస్తున్నామని, భారత్ లాంటి గొప్ప శక్తివంతమైన దేశంతో మరింత విశిష్టమైన బంధాన్ని ఏర్పర్చుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇజ్రాయిలీ సైనిక సామర్థ్యం, సాంకేతిక ఆవిష్కరణ, ఆర్థిక వృద్ధి పట్ల ప్రపంచ దేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయని, దీనిలో భాగంగానే కొన్ని దేశాలు తమతో భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# ఇంట్లో పేలిన ఏసీ.. మాజీ ఐఏఎస్ కన్నుమూత

ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఏసీ పేలడంతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనేంద్రకుమార్ మృతి చెందారు. ఏసీ పేలి మంటలు చెలరేగడంతో పొగ పీల్చి తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. బుధవారం రాత్రి ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడ్డ ఆయన కుమారుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, బుధవారం రాత్రి 11.10 గంటల సమయంలో వారి ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించినట్టు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ధనేంద్ర కుమార్, ఆయన కుమారుడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ధనేంద్ర కుమార్ కన్నుమూశారు. మంటలు చెలరేగగానే వారిని కాపాడేందుకు ప్రయత్నించానని ఇంట్లో సహాయకుడిగా చేస్తున్న రమేశ్ పోలీసులకు తెలిపారు.ఏసీ ఇండోర్ యూనిట్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించినట్టు ప్రాథమిక విచారణలో తెలిసిందని పోలీసులు చెప్పారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా? అనే కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల స్టేట్‌మెంట్స్‌ను కూడా నమోదు చేశామని పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో ఇప్పటివరకూ తమకు అనుమానాస్పదంగా ఏదీ కనిపించలేదని అన్నారు.1968 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ధనేంద్ర కుమార్ దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో కేంద్రంలో పని చేశారు. 2009-11 మధ్య కాలంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా తొలి చైర్మన్‌గా పనిచేశారు. రక్షణ శాఖ, రోడ్డు రవాణా, జాతీయ రహదారులు తదితర శాఖల్లో సెక్రటరీగా సేవలందించారు. హర్యానా రాష్ట్రంలో కూడా సేవలందించారు.



# చల్లబడుతున్న వాతావరణం...

హైదరాబాద్, మే 29 (న్యూస్ పల్స్)తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ, ఏపీలో వాతావరణం చల్లబడుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు కూడా ఒకట్రెండు రోజుల్లో ఎంటర్ కానుండటంతో వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రాత్రి వాన కుమ్మేసింది. కొన్నిచోట్ల ఈదురుగాలులు బీభత్సం, ఉరుములు, మెరుపులు భయపెట్టాయి. జూన్ 3,4 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే రుతుపవనాలు లక్షద్వీప్‌నకు చేరుకున్నాయని.. వచ్చే వారంలో మరింత విస్తరిస్తాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో 5-10 తేదీల్లో రుతుపవనాలు ప్రవేశిస్తాయని.. 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో వచ్చే మూడురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిస్తాయని వివరించింది.ఇదిలాఉంటే.. ద్రోణి ప్రభావంతో శుక్రవారం మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాష్ట్రంలో ఎండల తీవ్రతతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఇవాళ.. 79 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 152 మండలాల్లో వడగాల్పుల ప్రభావం చూపే అవకాశం ఉంది.ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా జిల్లా గుడివాడలో ఈదురుగాలులతో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. మధ్యాహ్నం వరకు ఎండ మిడిసిపడగా.. సాయంత్రం వాతావరణం



ఒక్కసారిగా మారిపోయి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేని వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో గుడివాడ అంధకారంగా మారింది.విజయవాడ, మచిలీపట్నం, తిరువూరు, మైలవరం ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల బీభత్సంతో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చెట్లు నేలకొరిగాయి. రోడ్లపై ఎక్కడికక్కడ విరిగిపడ్డ చెట్లు, కరెంట్ స్తంభాలు.తూర్పుగోదావరి జిల్లాలో ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కురిసింది. రాజమండ్రిలో పలుచోట్ల ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. భారీ వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. రాజమండ్రి నగరమంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని చోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ ఈదురుగాలులు అలజడి సృష్టించాయి. సాయంత్రం తర్వాత ఒక్కసారిగా వాతావరణం కూల్‌కూల్‌గా మారిపోయింది. ఈదురుగాలుల ధాటికి పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. హోర్డింగ్‌లు కొట్టుకుపోయాయి. ఈదురుగాలుల ప్రభావంతో అలర్ట్ అయిన అధికారులు ముందుగానే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పలు ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లాయిఅల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో పలుచోట్ల వర్షం పడింది. పాడేరులో వడగళ్లతో కూడిన భారీ వర్షం పడగా.. అరకులో భారీ వర్షం కురిసింది. చింతపల్లిలో తేలికపాటి వర్షం పడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడింది. ఇల్లందు, కొత్తగూడెం మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, పినపాక, కరకగూడెం మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి కొన్నిచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు రోడ్లపై పడిపోయాయి.

## బోర్డర్ లో ఫుల్ సెక్యూరిటీ...

కోల్ కత్తా, మే 29, (న్యూస్ పల్స్)ఒక దేశంలో అంతర్గత భద్రత పటిష్టంగా ఉంటేనే .. అక్కడి ప్రజలకు మెరుగైన జీవనం లభిస్తుంది. అలాకాకుండా అంతర్గత భద్రత ఇబ్బందికరంగా ఉంటే ప్రజల పరిస్థితి దారుణంగా ఉంటుంది. గతంలో మన దేశంలో అంతర్గత భద్రత అంత గొప్పగా ఉండేది కాదు. ముఖ్యంగా బిఎస్ఎఫ్ ఆధీనంలో ఉన్న 15 రాష్ట్రాలలో చొరబాట్లు ఉండేవి. ఫలితంగా ఆయుధాలు అక్రమంగా మనదేశంలోకి రవాణా అయ్యేవి. నకిలీ నోట్లు, మాదకద్రవ్యాలు వచ్చేవి. దీనివల్ల దేశంలో ఆందోళనకర పరిణామాలు చోటు చేసుకునేవి.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ నుంచి భారీగా వలసలు ఉండేవి. మమతా బెనర్జీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం లభించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అస్సాం.. త్రిపుర రాష్ట్రాలలో కూడా బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం సులభంగానే లభించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలలో ఒక్క మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతున్నట్టు కేంద్రం గుర్తించింది. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రాలలో ఒక మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతోందని.. దీనివల్ల సంక్షేమ పథకాలు.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కష్టమవుతుందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను చాలామంది తేలికగా తీసుకున్నారు.ప్రధానమంత్రి ఆ మాటలను ఇప్పుడు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రంగంలోకి దిగి మనదేశంలో ఉన్న 15 రాష్ట్రాల సరిహద్దులను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ ఏకంగా కంచెలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతేకాదు ఒక హై లెవెల్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ హై లెవెల్ కమిటీ అన్ని రాష్ట్రాలలో జనాభా లెక్కలను పరిశీలిస్తుంది. ఒక మతంలో అధికంగా పెరుగుదల ఉంటే.. అది ఎందుకు సాధ్యమైందో లోతుగా విశ్లేషణ చేస్తుంది. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.ఇప్పటికే హోమ్ మినిస్టర్ అమిత్ షా రాజస్థాన్ లోని బికనీర్ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ సరిహద్దులను పరిశీలించారు. మరోవైపు అస్సాం, త్రిపుర ప్రాంతాలలో ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారిని బయటికి పంపించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కూడా పంపిస్తున్నారు. మిగతా ప్రాంతాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తారని తెలుస్తోంది. సరిహద్దు రాష్ట్రాల్లో అమిత్ షా పర్యటించడం.. కంచె నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో.. ఇకపై చొర బాట్లు.. అక్రమ కార్యకలాపాలకు తావుండదని జాతీయ వాదులు చెబుతున్నారు.

## ట్రెండింగ్ లో ఇథనాల్ కుకింగ్ స్టౌ...

ముంబై, మే 29, (న్యూస్ పల్స్)పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో ఇంధన సంక్షోభం నెలకొంది క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశంలో పెట్రో ధరలు పెరుగుతున్నాయి. ఎల్పీజీ సరఫరా నిలిచిపోవడంతో వాటి ధరలను కేంద్రం పెంచింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లలో గ్యాస్ సరఫరా నిలిచిపోయి మూతపడుతున్నాయి. ఈ తరుణంలో ప్రయత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఇంధన రంగంలో కొత్త మలుపు రాబోతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఇటీవల ఇథనాల్ ఆధారిత కుకింగ్ స్టవ్‌లను ఎల్పీజీ సిలిండర్లకు ఆర్థికపరంగా మంచి ప్రత్యామ్నాయంగా సిఫార్సు చేశారు. దేశీయ ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ ప్రతిపాదన వచ్చింది. ఇథనాల్ స్టవ్‌లను ప్రోత్సహించడానికి యువతను ఆకర్షించేలా రూ.40 కోట్ల ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించడం ఈ సూచనకు ఆచరణాత్మక బలం ఇస్తోందిఈ స్టవ్‌లో నీటిలో కేవలం 7 శాతం ఇథనాల్ కలిపితే సరైన మంట వస్తుందని గడ్కరీ తెలిపారు. సాధారణ ఎల్పీజీ స్టవ్‌లతో పోలిస్తే ఇందులో మసి, పొగ, కాలుష్యం ఏమీ ఉండదు. ఇథనాల్ సులభంగా లభ్యమవుతుంది మరియు దేశంలోని చక్కెర కర్మాగారాలు, మక్క ఉత్పత్తి నుంచి సులభంగా తయారు చేయవచ్చు. ఇప్పటికే ఈ స్టవ్‌లు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి, కాబట్టి సాధారణ ప్రజలు సులభంగా ప్రయత్నించవచ్చు.ఎల్పీజీ సిలిండర్ ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతున్న నేపథ్యంలో ఇథనాల్ స్టవ్ గృహిణుల ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చు. పొగ, మసి లేకపోవడం వల్ల ఇంటి లోపలి గాలి నాణ్యత మెరుగుపడుతుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశీయ ఇథనాల్ ఉత్పత్తి పెరిగి రైతులకు కొత్త ఆదాయ వనరు అవుతుంది. రూ.40 కోట్ల పథకం ద్వారా స్టార్టప్‌లు, యువ ఇంజనీర్లు ఈ టెక్నాలజీని మరింత మెరుగుపరచడానికి ప్రోత్సాహం లభిస్తుంది.ఇథనాల్ బ్లెండింగ్‌లో భారత్ ఇప్పటికే ముందుకు వచ్చింది. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచడం ద్వారా క్రూడ్ ఆయిల్ ఆదా చేస్తోంది. ఇప్పుడు కుకింగ్ రంగంలోకి ఈ టెక్నాలజీని తీసుకురావడం సమగ్ర ఇంధన వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి:ఇథనాల్ సరఫరా గొలుసు బలోపేతం చేయాలి. సాధారణ ప్రజలు మారడానికి అవగాహన కార్యక్రమాలు అవసరం. స్టవ్ ధర, భద్రత, వినియోగ సౌలభ్యం వంటి అంశాల్లో మెరుగుదల చేయాలి. ఈ పథకం విజయవంతమైతే గ్రామీణ భారత్‌లో ఇంధన వినియోగం, పర్యావరణ రంగంలో ముఖ్యమైన మార్పు వస్తుంది. ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తే రైతులు, పరిశ్రమలు, గృహిణులు మూడు వర్గాలు కూడా లాభపడతాయి.

## బావమరిది కోసం బావగారు...

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)బాలయ్య బాబు నట వారసుడు అయిన మోక్షజ్ఞ సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తాడు అంటూ గత కొన్ని సంవత్సరాల నుంచి వార్తలైతే వినిపిస్తున్నాయి. గత సంవత్సరం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు అంటూ ఒక సినిమాని కూడా అనౌన్స్ చేశారు. కానీ అనుకోని కారణాలవల్ల ఆ సినిమా ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి తన ఎంట్రీ ఉంటుందని వార్తలు వస్తున్నప్పటికి ప్రేక్షకులు మాత్రం ఆ మాటలు నమ్మడం లేదు. ఎందుకంటే మోక్షజ్ఞ ఇండస్ట్రీకి సంవత్సరం ముందే రావాల్సింది. ఇక ఇప్పుడు తనకి 30 సంవత్సరాల వయసుకు వచ్చింది. ఇప్పుడు ఇండస్ట్రీకి వచ్చి ఏం చేస్తాడు?ఆయన ఏం చేసిన కూడా మరో 5 సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోగా 40 సంవత్సరాల వయసుకి దగ్గరవుతాడు. అప్పుడు ఎలాంటి సినిమాలు చేస్తాడు. అనేది కూడా తెలియాల్సి ఉంది.నిజానికి మోక్షజ్ఞ కి సినిమా ఇండస్ట్రీకి రావడం ఇంట్రెస్ట్ లేకపోతే అది స్ట్రైయిట్ గా బాలయ్య బాబుకి చెప్పేసి కామ్ గా ఉంటే సరిపోతుంది. అలా కాదని ప్రతి నెలకొకసారి మోక్షజ్ఞ సినిమా స్టార్ట్ అయిపోతుంది అంటూ అభిమానుల్లో ఒక ఆనందాన్ని నింపి మళ్లీ అంతలోనే అది లేదు

# తెలంగాణపై కర్ణాటక ఎఫెక్ట్...

### సోషల్ మీడియాలో ప్రచారం

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్) కర్ణాటకలో టీంను మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మూడేళ్లు సీఎంగా ఉన్న సిద్ధరామయ్యను తప్పించి ఆయన స్థానంలో డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టబోతోంది. దీనికి సంబంధించిన ప్రక్రియను సజావుగా జరిగేలా చూస్తోంది. అయితే కర్ణాటకలో నాయకత్వం మార్చినట్టు తెలంగాణలో కూడా చేయించాలనే ఆలోచనలో కొందరు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారట. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి రెండున్నరేళ్లు అయ్యింది. అందుకే నాయకత్వంలో మార్పు దిశగా ఎందుకు అధిష్ఠానం ఆలోచించకూడదని ప్రశ్నిస్తున్నారట. కర్ణాటకలో అనుసరించే విధానం తెలంగాణకు ఎందుకు అప్లై చేయకూడదని కూడా అధిష్ఠానం వద్దకు రాయబారం పంపుతున్నట్టు తెలుస్తోంది. కర్ణాటకలో మారుతున్న రాజకీయాలు ఇప్పుడు తెలంగాణలోనూ షేక్ చేస్తున్నాయి. అక్కడి మాదిరిగానే ఇక్కడ కూడా మార్పులు చేర్పులు జరిగేలా అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డిని సీఎంగా అంగీకరించని ఓ వర్గం నేతలు వీలుచిక్కినప్పుడల్లా అధిష్ఠానం వద్ద తమ అభిప్రాయాన్ని చెబుతూ వస్తున్నారు. అయితే ఇప్పుడు కర్ణాటకలో మార్పులు చేస్తున్నందున పనిలో పనిగా తెలంగాణలో మార్పులు చేర్పులు చేయాలని రిక్వస్ట్ చేస్తున్నారు. ఎలాగూ మంత్రి వర్గ విస్తరణ చేయాల్సిన సమయం వచ్చిందని దానికి బదులు మొత్తం టీంను మారిస్తే వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ మరింత బలపడుతుందని వారు విశ్లేషణలు వినిపిస్తున్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయడం, ఆయన్ని మార్చాలని డిమాండ్‌లు చేయడం ఇదేమి కొత్త కాదు. ఆయన పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాగుతోంది. ఆయన పదవీ ప్రమాణం చేసిన నాటి నుంచే ఇలాంటి ప్రచారం సాగుతోంది. ఆయనకు అధిష్ఠానం వద్ద ప్రతిష్ట లేదని, అపాయింట్‌మెంట్స్ కూడా ఇవ్వడం లేదని కొన్ని రోజులు ప్రచారం సాగింది. ఎప్పటికప్పుడు వాటిని తన మార్క్ రాజకీయంతోనే తిప్పికొడుతూ వస్తోంది రేవంత్ వర్గం. ఇప్పుడు కర్ణాటకలో జరిగిన పరిణామాలతో ఇప్పుడు ఇలాంటి ప్రచారం ఊపందుకుంది.తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టి నాటి నుంచి నేరుగా ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేసిన నేతలు కనిపించలేదు. అడపాదడపా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వారు మాత్రమే తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తర్వాత ఆయనపై కొందరు పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత రేవంత్‌ను విమర్శించారు. అటు మంత్రివర్గంలో కానీ, ఇటు పార్టీలో కానీ నేరుగా రేవంత్‌తో ఢీ కొట్టిన నేత కనిపించ లేదు. కానీ సమయం వచ్చినప్పుడల్లా అధిష్ఠానానికి మాత్రం రిపోర్టులు పంపిస్తున్నారని పార్టీ ఇన్‌సైడ్ టాక్. ఇది ఏ స్థాయికి వెళుతుందో చూడాలి.కర్ణాటక కాంగ్రెస్ రాజకీయానికి, తెలంగాణలో రాజకీయానికి చాలా తేడా ఉంది. కర్ణాటకలో అధికారం చేపట్టిన మొదట్లోనే డీకే వర్గం, సిద్ధరామయ్య వర్గం మధ్య స్పష్టమైన ఒప్పందం జరిగిందని అంటున్నారు. రెండున్నరేళ్లు చొప్పున పదవిలో ఉండేందుకు అంగీకరించారని అప్పట్లోనే ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు ఇద్దరు నేతలు కూడా ఆఖరి నిమిషం వరకు ఫైట్ చేశారు. చివరకు డీకేను శాంతింపజేసిన అధిష్ఠానం సిద్ధరామయ్యకు కుర్చీని అప్పగించింది. అప్పటి నుంచి ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఫైట్ నడిచింది. ఎప్పటికప్పుడు అధిష్ఠానం జోక్యం చేసుకొని వారికి సర్ది చెప్పింది. ఒకానొక స్టేజ్‌లో డీకే బీజేపీలోకి జంప్ అవుతారనే ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు తన వర్గం నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో సీఎం కుర్చీ కోసం డీకే పట్టుబట్టారు. మూడేళ్లు పూర్తి కావడంతో తన సంగతి ఏంటని డీకే శివకుమార్ ప్రశ్నించడంతో సిద్ధరామయ్యను తప్పుకోమని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదు. ఎన్నికల దశ నుంచే ముఖ్యమంత్రి అభ్యర్థిగా అనధికారికంగా రేవంత్ రెడ్డి కొనసాగారు. పార్టీని తన కష్టంతో అధికారంలోకి తీసుకొచ్చారనే పేరు తెచ్చుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పదవి కోసం ఒకరిద్దరు నేతలు ప్రయత్నాలు చేసినా అధిష్ఠానం మాత్రం రేవంత్ రెడ్డి పేరును మాత్రమే పరిశీలించింది. మిగతా ఆశావాహులతో చర్చించి వాస్తవాన్ని వివరించింది. దీంతో వారంతా సైలెంట్ అయిపోయారు. తమకు తగిన గౌరవం లభిస్తే చాలు అన్నట్టు ఉండిపోయారు. ఎప్పటికప్పుడు అధిష్ఠానం వద్దకు వెళ్లి తలనొప్పి కలిగించే నేతలు ఇక్కడ కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తన కంటే సీనియర్లను మంత్రివర్గంలో తీసుకున్న రేవంత్ రెడ్డి వారి గౌరవానికి భంగం కలగుండా జాగ్రత్త పడుతున్నారు. నిర్ణయాలు తీసుకునేటప్పుడ వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. ఇప్పటికుప్పుడు రేవంత్‌ను దించేసి సీఎం సీట్లు కూర్చోవాలనే ఆలోచన ఉన్న మంత్రులు కనిపించడం లేదు. ఉన్నా అలాంటి వారి చర్యలు ఆ దిశగా కనిపించడం లేదు. మరోవైపు కర్ణాటకలో జరిగినట్టు పవర్ షేరింగ్ ఒప్పందాలు జరగలేదు. దీంతో రేవంత్ రెడ్డి అంటే ఇష్టం లేని కాంగ్రెస్ నేతలు కొందరు మాత్రమే అధిష్ఠానం వద్దకు వెళ్లి తమ మనసులోని మాటను చెబుతున్నారు.అందుకే అధిష్ఠానం మైండ్‌లో తెలంగాణలో టీం మార్చే ఆలోచన ఏదీ లేదని తెలుస్తోంది. అయితే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణ విషయంలో మాత్రం కసరత్తు సాగుతోందని చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయని, త్వరలోనే కీలక ప్రకటన వస్తుందని కూడా అంటున్నారు.

## అధికారంలోకి వచ్చిన తర్వాత.. పోయిన తర్వాత..

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)రాజకీయ పార్టీల నాయకులు చేసే కామెంట్లకు ప్రాధాన్యం ఉంటుంది. అస్సలు ఇప్పటి వరకు అధికారంలోకి రాని పార్టీ ఏమైనా చెప్పినా.. ప్రజలు విశ్వసించేందుకు అవకాశం ఉంటుంది. కానీ.. పదేళ్లు, పదిహేనేళ్లు అధికారంలో ఉన్నవారు.. ప్రజలకు చెబుతున్న మాటలు.. ఇస్తున్న వాగ్దానాలను.. ఏమేరకు ప్రజలు విశ్వసిస్తున్నారన్నది సందహమే. తరచుగా మీడియాలోనూఎక్కువగా వినిపించే పేరు. ఇక్కడున్న సంక్లిష్ట రాజకీయాలే దీనికి కారణం. ఎందుకంటే.. నాయకుల కంటే ముందు.. నేడు సోషల్ మీడియా జనాల మధ్యకువెళ్లిపోతోంది. దీంతో ఒకసారి అధికారం వెలగబెట్టిన తర్వాత.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు నాయకులు చేస్తున్న వాగ్దానాలపై జనాలు ఓ కన్నేసి ఉంచుతున్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయానికి కారణం.. ఇదే!. 15 ఏళ్లపాటు అధికారంలో ఉన్న మమతా బెనర్జీ.. మహిళలను గాలికి వదిలేశారు. కానీ, ఇటీవల ఎన్నికల్లో వారిని మెప్పించే ప్రయత్నం చేసి.. 1500 నెల నెలా ఇస్తామన్నారు. పేదరికాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తామన్నారు. కేంద్రం మెడలు వంచుతామన్నారు. ఎందుకంటే.. ఎంతైనా తెలంగాణ ప్రజలు కూడా చైతన్యవంతులే కదా!!. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్‌కు రైతుల కష్టాలు కనిపించాయా? అంటే.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో సచివాలయానికి కూత వేటు దూరంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు.

## భారీగా తగ్గిన క్రూడ్ ఆయిల్ ధరలు

హైదరాబాద్, మే 29 (న్యూస్ పల్స్)ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సద్దుమణుగుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా దిగివస్తున్నాయి. ఇరాన్, అమెరికా దేశాలు ఒక శాంతి ఒప్పందానికి అంగీకరించిన నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌క్రూడ్ ఆయిల్ ధర దాదాపు 6 శాతం తగ్గి, బ్యారెల్‌కు 88.3 డాలర్లకు పడిపోయింది. మరోవైపు బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 93 డాలర్లు పలుకుతోంది. మొత్తంగా చూస్తే మే నెలలో చమురు ధరలు ఏకంగా 16 నుండి 18 శాతం మేర తగ్గడం గమనార్హం. మార్చి, ఏప్రిల్‌లలో విపరీతంగా పెరిగిన ధరలు, ప్రస్తుతం ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.చమురు ధరలు ఇంతలా తగ్గడానికి ప్రధాన కారణం 'హోర్ముజ్ జలసంధి'గుండా రవాణా పునరుద్ధరణకు ఇరాన్ అంగీకరించడమే. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన చమురు రవాణా మార్గాలలో ఇదొకటి. ప్రపంచ ముడి చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాలో సుమారు 20 శాతం వాటా ఈ మార్గం గుండానే సాగుతుంది. ఇటీవల యుద్ధ వాతావరణం కారణంగా ఈ మార్గంలో రవాణా నిలిచిపోయింది. అయితే, నెల రోజుల్లోగా ఇక్కడ సాధారణ వాణిజ్య నౌకాయానాన్ని పునరుద్ధరిస్తామని ఇరాన్ ప్రకటించడంతో మార్కెట్ ఊపిరి పీల్చుకుంది. ఇప్పటికే సుమారు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురుతో రెండు విదేశీ సూపర్‌ట్యాంకర్లు ఈ మార్గం గుండా నిరాటంకంగా ప్రయాణించాయి.అమెరికా-ఇరాన్ దేశాలు 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ప్రాథమిక అంగీకారానికి వచ్చాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు దేశాలు శాంతియుతంగా చర్చలు జరపనున్నాయి. రవాణా మార్గాల పునరుద్ధరణలో భాగంగా వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్ కట్టుబడి ఉంది. అయితే, అమెరికాతో పరోక్ష చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని ఇరాన్ అధికారి ఒకరు తెలపగా, శాంతి ఒప్పందాన్ని పూర్తిగా ఖరారు చేయడానికి మరికొన్ని రోజులు పట్టవచ్చని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం పూర్తిగా కుదిరి, చమురు సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగితే.. ముడి చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు, ముఖ్యంగా చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకు పెద్ద ఉపశమనం కలిగించే అంశం.

## సిటీలో జాగా కొనేదెలా...

హైదరాబాద్, మే 29, (న్యూస్ పల్స్)అప్పట్లో కోకాపేట ప్రాంతంలో భూములను వేలం వేసినప్పుడు ఎకరం 100 కోట్లు పోయింది. గత ఏడాది రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి ధర 100 కోట్లకు మించిపోయింది. దీంతో యావత్ దేశం మొత్తం మన వైపు ఆశ్చర్యంగా చూసింది. ముంబై.. చెన్నై.. కోల్కతా.. పూణే వంటి మెట్రో నగరాలలో కూడా ఈ స్థాయిలో ధరలు లేవు. కానీ హైదరాబాదులో మాత్రం అంతకుమించి అనే స్థాయిలో భూములకు ధరలు పలికి.. సరికొత్త రికార్డులు నమోదవుతున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.హైదరాబాద్ నగరంలో టీజీఐఐసి భూముల వేలం నిర్వహించింది. రాయదుర్గం ప్రాంతంలోని పాన్ మక్తా ఏరియాలోని సర్వేనెంబర్ 83/1 లో ఆరు ఎకరాల 29 గుంటల భూమికి వేలం వేస్తున్నారు.. ఎకరం భూమిని 237 కోట్లకు ఓ కంపెనీ కొనుగోలు చేసింది. ఇంకా ఈ భూమికి సంబంధించి వేలం జరుగుతున్న నేపథ్యంలో భారీగా సొమ్ములు ప్రభుత్వానికి సమకూరే అవకాశం కనిపిస్తోంది.గత ఏడాది ఇదే ప్రాంతంలో 7.6 ఎకరాలను ప్రభుత్వం వేలం వేసింది. అప్పుడు ఎకరం ధర 177 కోట్లు పలికింది. నాడు ప్రభుత్వానికి ఏకంగా 1357.59 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో ధర పలకడం విశేషం. హైదరాబాద్ నగరంలో పెద్దపెద్ద కంపెనీలు రియల్ ఎస్టేట్ వ్యవహారాలు సాగిస్తున్నాయి. భారీగా భవనాలను నిర్మిస్తున్నాయి. ముఖ్యంగా రాయదుర్గం.. మంచిరేవుల.. నార్సింగి.. కోకాపేట.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్.. నేక్నాం పుర వంటి ఏరియాలలో భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ ఎకరం ధర 100 కోట్లలో ఉంది. అందువల్లే ఇక్కడ భారీగా భవనాలను నిర్మించడానికి రియల్ ఎస్టేట్ కంపెనీలు ఆసక్తిని చూపిస్తున్నాయి.ఫార్మా కంపెనీలు.. ఫైనాన్షియల్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు ఇక్కడ శాశ్వత నివాసం ఏర్పరచుకుంటున్నారు. అందువల్లే ఇక్కడ నివాస సముదాయాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఫలితంగా పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడ భూములను కొనుగోలు చేసి భారీ స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నాయి. ఇప్పటికే రాజ్ పుష్ప.. అపర్ణ.. మై హోమ్.. జనప్రియ వంటి కంపెనీలు అత్యంత భారీగా నివాస సముదాయాలను నిర్మిస్తున్నాయి. అందువల్లే ఇక్కడ భూములను వందల కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తున్నాయి.

# మందు తలకెక్కిందా.. హ్యాంగోవర్ తగ్గాలంటే ఇలా ట్రై చేయండి




హ్యాంగోవర్ అనేది అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే ఒక అసౌకర్యమైన పరిస్థితి. తలనొప్పి, వికారం, అలసట, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు హ్యాంగోవర్‌లో సాధారణం. హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం అయినప్పటికీ, కొన్ని చిట్కాలు దాని తీవ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. హ్యాంగోవర్ అంటే ఏమిటి? మద్యం (ఎథనోల్) ఒక డైయూరెటిక్, అంటే ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది, దీనివల్ల డీహైడ్రేషన్ వస్తుంది. మద్యం జీర్ణమైనప్పుడు, అసిటాల్డిహైడ్ అనే విషపూరిత రసాయనం ఉత్పత్తి అవుతుంది, ఇది హ్యాంగోవర్ లక్షణాలకు ప్రధాన కారణం. "పడకగదిలో సుఖం కావాలంటే .. వేడి పాలల్లో ఇది కలిపి తాగండి.. మీకు తిరుగుండదు." హ్యాంగోవర్ లక్షణాలు: మద్యం ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం , వాంతులు , అలసట , బలహీనత, డీహైడ్రేషన్ (దాహం, నోరు పొడిబారడం), కండరాల నొప్పులు, తల తిరగడం, కాంతి , శబ్దానికి సున్నితత్వం, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. హ్యాంగోవర్ తగ్గించడానికి మార్గాలు: " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం. మద్యం ఎక్కువగా సేవించినట్లయితే కొన్ని చిట్కాలతో హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించుకోవచ్చు. మద్యం సేవించేటప్పుడు , తరువాత పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ డైయూరెటిక్ కాబట్టి, ఇది శరీరం నుండి ద్రవాలను కోల్పోయేలా చేస్తుంది. నీరు, కొబ్బరి నీరు, జ్యూస్‌లు వంటి ద్రవాలను తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. ఎలక్ట్రోలైట్స్ రీప్లేస్ చేయండి: మద్యం సేవించడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, మెగ్నీషియం) స్థాయిలు తగ్గుతాయి. స్పోర్ట్స్ డ్రింక్స్ లేదా ఎలక్ట్రోలైట్ పౌడర్ కలిపిన నీటిని తాగడం వల్ల కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి: మద్యం సేవించిన తరువాత శరీరం కోలుకోవడానికి సమయం పడుతుంది. తగినంత నిద్ర పోవడం చాలా ముఖ్యం. ఒతిెవ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" తేలికపాటి ఆహారం తీసుకోండి: మద్యం సేవించిన తరువాత జీర్ణక్రియ మందగిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు, టోస్ట్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. తలనొప్పికి మందులు: తలనొప్పి తీవ్రంగా ఉంటే ఐబుప్రోఫెన్ లేదా నాప్రోక్సెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు తీసుకోవచ్చు. ఆస్పిరిన్ మరియు పారాసెటమాల్ వంటి మందులను ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. విటమిన్ సి: విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు మద్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం: అల్లం వికారం మరియు వాంతులను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ తాగవచ్చు లేదా అల్లం ముక్కను నమలవచ్చు. తేనె: తేనెలో ఫ్రక్టోజ్ ఉంటుంది, ఇది శరీరం ఆల్కహాల్‌ను వేగంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి దూరంగా ఉండండి: హ్యాంగోవర్‌తో ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ మరియు లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మళ్ళీ మద్యం సేవించవద్దు: "హెయిర్ ఆఫ్ ది డాగ్" అనే పద్ధతిలో హ్యాంగోవర్‌ను తగ్గించడానికి మళ్ళీ మద్యం సేవించడం తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది, కానీ ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. నివారణ మార్గం: హ్యాంగోవర్‌ను నివారించడానికి ఉత్తమ మార్గం మద్యం సేవించక పోవడం లేదా మితంగా సేవించడం మంచిది. ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న పానీయాలను ఎంచుకోండి. నెవ ్మదిగా త్రాగండి మరియు మద్య పానాల మీరు తాగే పరిమి తులను తెలుస ుకోండి. హ్యాంగోవర్ చాలా అసౌక ర్యంగా ఉంటుంది, కానీ సాధార ణంగా ఇది ప్రమాద కరం కాదు. అయితే ఈ అనుస రించడం ద్వారా, మీరు హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించ వచ్చు . త్వరగా కోలుకో వచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బోన్స్ తినొచ్చా? తింటే ఏమవుతుంది!



చికెన్ అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ చికెన్ తినేవాళ్ళు చాలా మంది చికెన్ బోన్స్ కూడా తింటూ ఉంటారు. చికెన్ బోన్స్ లో ఉన్న మూలగను బాగా ఇష్టంగా తినే వాళ్ళు ఉంటారు. అయితే చికెన్ బోన్స్ తినొచ్చా .. చికెన్ బోన్స్ తింటే ఏం జరుగుతుంది వంటి అనేక విషయాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ బోన్స్ తినటం మంచిదేనా? చాలామంది చికెన్ బోన్స్ తినడం మంచిది కాదు అని చెబుతారు కానీ చికెన్ బోన్స్ తినడం మంచిది. అయితే బ్రాయిలర్ చికెన్ బోన్స్ మాత్రం తినొద్దు. నాటు కోడి బోన్స్ తినొచ్చు. చికెన్ బోన్ మజ్జలో కొల్లాజన్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్, గ్లైసిన్, గ్లూకోసమైన్ తో సహా అనేక ప్రోత్సాహకసమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనలో వాపులు, నొప్పులు తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యానికి, కీళ్ల పనితీరుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" చికెన్ బోన్స్ లో ఫుల్ పోషకాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే గ్లైసిన్ మరియు కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అంతేకాదు చికెన్ బోన్స్ లో విటమిన్లు ం మరియు ః, విటమిన్లు ః1, ః5 మరియు ః7 కూడా ఉన్నాయి, ఇవి జీవక్రియ మరియు శక్తి మార్పిడికి సహాయపడతాయి. చికెన్ బోన్స్ మూలుగ లో ఖనిజాలు జింక్, ఐరన్, కాల్షియం మరియు సెలీనియం ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలు ఇస్తాయి. బ్రాయిలర్ కోడి బోన్స్ తినటం మంచిది కాదు అయితే బ్రాయిలర్ చికెన్ కు ఇచ్చే ఇంజక్షన్ల కారణంగా వాటి బోన్స్ తినడం మంచిది కాదని చెబుతారు. బ్రాయిలర్ కోళ్లు త్వరగా పెరగడం కోసం వాటికి ఇంజక్షన్లు ఇస్తారు. ఆ ఇంజక్షన్ల ప్రభావం కోళ్ల బోన్స్ పైన ఎక్కువగా ఉంటుంది. ఇవి కోళ్ల ఎముకతో పాటు అందులో ఉండే మూలగ పైన కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే బ్రాయిలర్ కోళ్లకు చెందిన ఎముకలను తింటే అనారోగ్యమని చెబుతున్నారు. 5 5 00:00 / 01:59 నాటు కోడి బోన్స్ తింటే బోలెడు లాభాలు ఇది వివిధ వ్యాధులకు కారణమవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఇలా ఇంజక్షన్లతో పెరిగిన కోళ్ళ ఎముకలు తింటే క్యాన్సర్ మాత్రమే కాదు ఏడు రకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే నాటుకోడికి చెందిన బోన్, బోన్ మారో తినడం మంచిదేనని ఇందులో మంచి పోషకాలు మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కనుక కోడి బోన్స్ తినే విషయంలో ప్రధానంగా ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.

# ఉదయాన్నే అంజీర వాటర్ తాగండి.. అంతులేని ఆరోగ్యం పొందండి.



అంజీర్ పండు, దీనిని అత్తి పండు అని కూడా అంటారు. ఇది ఒక తియ్యటి, రుచికరమైన పండు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సాగు చేస్తున్నారు. అంజీర్ పండులో అనేక పోషకాలు ఉన్నాయి మరియు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాకుండా ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. దీనిని నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల శరీరం అనేక విధాలుగా లాభపడుతుంది. అంజీర్ పోషక విలువలు: అంజీర్‌లో విటమిన్లు (విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ కె), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్), ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" అంజీర్ నీటి ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది . జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ప్రేగు కదలికలు సులభమవుతాయి . కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అంజీర్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది . బరువు నియంత్రణలో ఉంటుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల జీవక్రియ కూడా మెరుగుపడుతుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: అంజీర్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంజీర్‌లో ఒమేగా 3 , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అంజీర్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది."బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అంజీర్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరం రోగాలతో పోరాడటానికి సిద్ధంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది . వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. అంజీర్ నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎముకలను బలపరుస్తుంది: అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. శక్తిని అందిస్తుంది: అంజీర్ సహజ చక్కెరలకు మంచి మూలం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది . రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ంటలవతీబితిబవఎవనిబి అంజీర్ నీటిని ఎలా తయారు చేయాలి: 2-3 అంజీర్ పండ్లను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడగట్టి తాగండి. నానబెట్టిన అంజీర్ పండ్లను కూడా తినవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జాగ్రత్తలు: అంజీర్ నీరు ఒక ఆరోగ్యకరమైన పానీయం. దీనిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొంతమందికి అంజీర్ వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు అంజీర్ తీసుకోకపోవడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. అధిక మోతాదులో అంజీర్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# పోషకాల గని : ఉదయాన్నే ఈ పొడిని ఒక చెంచా తింటే చాలు.. మీలో సగం రోగాలు మాయం

మునగాకుఅనేది "సూపర్ ఫుడ్"గా గుర్తింపు పొందింది.మునగాకు పొడి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంలో ప్రాధాన్యాన్ని పొందినది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇది రోజువారీ జీవనశైలిలో కీలకమైన భాగంగా మారింది. ప్రతిరోజూ ఒక చెంచా మునగాకు పొడిని ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. 1. పుష్కల పోషకాలు మునగాకు పొడిలో ప్రోటీన్లు, విటమిన్ ం, అ, ఇ, కె, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ అ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాల్షియం ఎముకల బలానికి అవసరం. ఐరన్ రక్తహీనతను తగ్గించి, శరీరానికి శక్తినిస్తుంది. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 2. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట వేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు మునగాకు పొడిలో ఉన్న విటమిన్ అ , ఇతర జీవక్రియ పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇది నిత్యజీవితంలో వస్తువుల కష్మలాలకు మరియు వైరస్‌లకు వ్యతిరేకంగా శరీరాన్ని రక్షిస్తుంది. వైరల్ జ్వరం, తక్కువ రక్తపోటు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. రక్తపుటల నియంత్రణ మునగాకు పొడిని రోజూ తీసుకోవడం ద్వారా రక్తపోటు సరిగా ఉండేలా చేయవచ్చు. ఇందులో పొటాషియం , మ్యాగ్నీషియం అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల మరింత ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" ఖనీలివతీవట ఃఎ 5. జీర్ణక్రియకు సహాయం మునగాకు పొడిలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, అపచయం, మరియు జీర్ణక్రియ సమస్యలు ఉండే వారికి ఇది ఎంతో ఉపశమనం ఇస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం ఉన్నవారికి మునగాకు పొడి ఒక అద్భుతమైన సహాయకారి. ఇందులో ఇసోథియోసైనేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. 7. చర్మం, జుట్టు ఆరోగ్యం మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ మరియు సప్లిమెంట్లు చర్మం మరియు జుట్టుకు తేజస్సును అందిస్తాయి. చర్మం మీద గుల్లలు, మచ్చలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిెవ "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయొచ్చో తెలుసా?" 8. కీళ్ల నొప్పుల నివారణ మునగాకు పొడి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. 9. దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణ మునగాకు పొడిలో ఉన్న ప్రోటీన్లు మరియు ఖనిజాలు కణజాలాల పునరుద్ధరణకు తోడ్పడతాయి. ఇది గాయాలు త్వరగా నయం కావడంలో సహాయపడుతుంది. 10. శరీర డిటాక్సిఫికేషన్ మునగాకు పొడి శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇది కాలేయం మరియు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఎలా తీసుకోవాలి? ప్రతిరోజూ ఉదయాన్నే తేలికపాటి గోరు వెచ్చని నీటిలో ఒక చెంచా మునగాకు పొడిని కలిపి తాగడం మంచిది. దీనిని ద్రాక్షరసం, పాలు, లేదా స్మూతీల్లో కలుపుకోవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి జాగ్రత్తలు మునగాకు పొడిని రోజువారీ జీవితంలో చేర్చడం ద్వారా మీ ఆరోగ్యం బలంగా, సమతౌల్యంగా ఉంటుంది. ఇది ప్రకృతి నిపుణుల ఆహారంగా మారిన ఒక అద్భుతమైన నాచురల్ టానిక్. అయితే ఎక్కువగా తీసుకోవడం శరీరానికి ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. గర్భిణీ స్త్రీలు, వైద్యుల సూచనతో మాత్రమే తీసుకోవాలి.






# స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట


స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్(2026)లో పోటీ చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి రమ్మని చెప్పడం భావ్యం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అలానే డోపింగ్ టెస్టులకు వినేశ్ మిస్



అవ్వడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సెలబ్రిటీ హోదా ఉన్నంత మాత్రాన నిబంధనల మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది. ఒక అథ్లెట్ కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీయలేమని, అందుకే అర్హత పోటీలకు అనుమతి ఇస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈనెల 30, 31వ తేదీల్లో జరిగే సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ ఫొగాట్ పోటీ పడేందుకు అనుమతినిస్తూ ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను జారీచేసింది. దీనిపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. 'వినేశ్ ఈ దేశాన్ని గర్వపడేలా చేశారు. ఇప్పటికే ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆమెకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి వెళ్లమని చెప్పడం సరైన నిర్ణయం అనిపించుకోదు. ప్రస్తుతానికి ఈ విషయంలో మేం ఏం చేయలేం. ఆమె పోటీల్లో పాల్గొనవచ్చు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌పై వినేశ్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.

# గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్.. చండీఘడ్‌లో వర్షం అలర్ట్


చండీఘడ్: గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఇవాళ న్యూ చండీఘడ్ పీసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐపీఎల్ క్వాలిఫయర్2 మ్యాచ్



జరనున్నది. ఆ మ్యాచ్ రాత్రి ఏడున్నరకు ప్రారంభంకానున్నది. అయితే చండీఘడ్‌లో శుక్రవారం రాత్రి వర్షం పడే ఛాన్సు ఉన్నది. ఈ నేపథ్యంలో భారతీయ వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల మధ్య .. చండీఘడ్‌లో వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఉదయం చండీఘడ్ ట్రైసిటీ ప్రస్తుతం చాలా నిర్మలంగా ఉన్నది. సాయంత్రం వరకు వర్షం పడే అవకాశాలు లేవు. కానీ ఇప్పటికే హర్యానాలో చాలా ప్రాంతాల్లో వర్షం పడింది. సాయంత్రం 4 నుంచి 9 వరకు వర్షం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ క్వాలిఫయర్2 మ్యాచ్‌పై సందిగ్ధత నెలకొన్నది. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ రద్దు అయితే అప్పుడు ఐపీఎల్ ఫైనల్లోకి గుజరాత్ టైటాన్స్ ప్రవేశిస్తుంది. నెట్ రన్‌రేట్ ఆధారంగా ఆ ఫలితం తేలనున్నది. ఇక ఆదివారం అహ్మదాబాద్ స్టేడియంలో ఆర్సీబీతో ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే.

# అర్జెంటీనా సారథిగా లియోనిల్ మెస్సి.. 2026 ఫిఫా వరల్డ్‌కప్ జట్టు ప్రకటన

న్యూయార్క్: సస్పెన్స్ వీడింది. ఫిఫా వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీ కోసం అర్జెంటీనా జట్టును ప్రకటించింది. స్టార్ ప్లేయర్ లియోనిల్ మెస్సిఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 26 మంది సభ్యులతో కూడిన బృందాన్ని జాతీయ కోచ్ లియోనిల్ స్కాలోని ప్రకటించారు. అయితే రాబోయే వరల్డ్‌కప్‌లో ఆడేది అనుమానంగా ఉన్నట్లు ఇటీవల మెస్సి ప్రకటించాడు. కానీ ఆ సస్పెన్స్‌ను



బ్రేక్ చేస్తూ జాతీయ కోచ్ కీలక ప్రకటన చేశారు. దీంతో రికార్డు స్థాయిలో మెస్సి ఆరోసారి వరల్డ్‌కప్ ఆడనున్నాడు. 8 సార్లు బాలన్ డోర్ అవార్డు గెలిచిన మెస్సికే సారధ్య బాధ్యతలను అప్పగించారు. ఖతార్‌లో నాలుగేళ్ల క్రితం జరిగిన వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా టైటిల్‌ను గెలిచిన విషయం తెలిసిందే. అయితే అర్జెంటీనా జట్టులో రియల్ మాడ్రిడ్ ప్లేయర్ ఫ్రాంకో మస్తానటునో పేరు లేదు. జూన్ 11వ తేదీ నుంచి వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీ జరగనున్నది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆ మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తున్నాయి. కన్సాస్ సిటీలో జరిగే తన తొలి మ్యాచ్‌లో అల్జీరియాతో అర్జెంటీనా ఢీకొననున్నది.

ఆటగాళ్ల వివరాలు..

గోల్‌కీపర్స్: ఎమిలియానో మార్టినేజ్, జిరోనిమా రుల్లి, జువాన్ ముసో

డిఫెండర్స్: గొంజాలో మాంటిల్, నాహుల్ మోలినా, లిసాండ్రో మార్టినేట్, నికోలస్ ఒటమెండి, లియోనార్డో బార్లేడి, క్రిస్టియానా రొమారియో, ఫకుండా మెదీనా, నికోలస్ తగ్లియాఫికో

మిడ్‌ఫీల్డర్లు: లియాండ్రో పరేడ్స్, రోడ్రిగో డీ పాల్, ఎక్స్‌కుయల్ పాలేసియస్, ఎంజో ఫెర్నాండేజ్, అలెక్సిస్ మాక్ అలిస్టర్, జియోవాని లో సెల్సో, వాలెంటినా బార్కో

అటాకర్స్: లియోనిల్ మెస్సి, నికోలస్ పాజ్, థియాగో అల్మడా, నికోలస్ గొంజాలెజ్, జులియన్ అల్వరేజ్, గులియానో సిమోని, లౌతారో మార్టినేజ్, జోస్ మాన్యువెల్ లోపేజ్

# వైభవ్‌కి దిష్టి తగలకుండా చూసుకోండి: అశ్విన్

వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం ఈ పేరు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ యువ సంచనలం ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారిస్తున్నాడు. బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి... త్రుటిలో ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఈ నేపథ్యంలో వైభవ్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా టీమిండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. వైభవ్‌కు దిష్టి తగలకుండా చూసుకోవాలని అతడి తల్లిదండ్రులకు సూచిస్తూ సరదాగా వ్యాఖ్యానించాడు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ మానసిక పరిపక్వతపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.




# ముంబై కెప్టెన్‌లో మార్పు.. రోహిత్ చెప్పిన ప్లేయర్‌కే పగ్గాలు!



ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన దారుణంగా ఉన్న సంగతి తెలిసిందే. పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండో స్థానంలో ఉంది. ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన ముంబై నుంచి ఇలాంటి ఆటతీరును ఫ్యాన్స్ ఆశించలేదు. చాలా మంది స్టార్ ప్లేయర్లున్నా ముంబై జట్టుకు ఆశించిన స్థాయిలో విజయాలు దక్కలేదు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్య తీరు వల్లేనని ఫ్యాన్స్ కూడా విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్ సారథ్యం నుంచి పాండ్య వైదొలుగుతాడని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా మరొక అంశం నెట్టింట చక్కర్లు కొడుతోంది. రోహిత్ శర్మ చెప్పిన ప్లేయర్‌కే ముంబై కెప్టెన్సీ బాధ్యతలు దక్కే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.'రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ ఐదు టైటిళ్లను సొంతం చేసుకుంది. కానీ, రెండేళ్ల క్రితం రోహిత్ వారసుడిగా హార్దిక్ పాండ్యను ముంబై యాజమాన్యం నియమించింది. ఇక అప్పటి నుంచి ఎంఐ జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. దీంతో వచ్చే సీజన్‌కు కొత్త సారథిని నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో చేసిన పొరపాట్లను ముంబై సరిచేసుకొనేలా నిర్ణయం తీసుకోనుంది. రోహిత్ మళ్లీ సారథిగా రాడు. కానీ, కొత్త కెప్టెన్‌కు అతడి మద్దతు తప్పనిసరిగా ఉండాలి' అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.'హార్దిక్ పాండ్య వచ్చే సీజన్‌లో జట్టు మారాలని భావిస్తున్నాడు. కేవలం సారథ్యం మాత్రమే కాకుండా.. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకోనున్నాడు. ఎవరైనా ఏదైనా కంపెనీలో మేనేజ్‌మెంట్‌తో మంచి వాతావరణం లేనప్పుడు ఏం చేస్తారు? ఇప్పుడు పాండ్య పరిస్థితి కూడా ఇంతే. కాబట్టి ముంబై ఇండియన్స్ కెప్టెన్ మార్పు జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి' అని ముంబై క్రికెట్ వర్గాలు తెలిపాయి.

# ప్రశాంతత కావాలని అనిపించినప్పుడల్లా కార్టూన్లు చూస్తాను: వైభవ్

రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు క్రికెట్ ప్రపంచంలో మార్మోగుతోంది. ఐపీఎల్ 2026లో అతడు తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంటున్నాడు. సీజన్ ప్రారంభం నుంచి ఇటీవల జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ వరకు వైభవ్ పలు అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడి.. పలు రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 15 ఏళ్ల పిల్లాడు ఈ స్థాయిలో ప్రదర్శన చేయడంపై క్రికెట్ దిగ్గజాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



అయితే, ప్యాట్ కమిన్స్ , జస్ప్రీత్ బుమ్రా , జోష్ హేజిల్‌వుడ్ వంటి స్టార్ బౌలర్లపై విజయం సాధించినప్పటికీ, అతడు ఒక పసివాడిలాగే తన గదిలో కార్టూన్లు చూడటానికి ఇష్టపడతాడట. ఈ విషయాన్ని ఈ చిచ్చర పిడుగే స్వయంగా వెల్లడించాడు. తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానల్ వేదికగా వైభవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని అగ్రశ్రేణి బౌలర్లపై విజయం.. గంట లేదా రెండు గంటల పాటు టెలివిజన్ ముందు గడిపే సమయం ఇచ్చేంత ప్రశాంతత తనకు ఇవ్వదని తెలిపాడు. 'రెండు, మూడేళ్ల క్రితం నేను ఇంట్లో ఉండి మ్యాచ్‌లు ఆడేటప్పుడు లేదా ప్రాక్టీస్ చేసేటప్పుడు ఖాళీ సమయం దొరికినప్పుడల్లా కార్టూన్లు చూసేవాడిని. అవి నాకు చాలా నచ్చేవి. ఇప్పుడు కూడా, నాకు విశ్రాంతి లేదా ప్రశాంతత కావాలని అనిపించినప్పుడల్లా కార్టూన్లు చూస్తాను. నా గదిలో హాయిగా కూర్చుని నచ్చిన కార్టూన్లు చూస్తాను. అలా చూడటం నాకు చాలా బాగుంటుంది. అలానే ఇంటిని గుర్తు చేస్తుంది' అని వైభవ్ వెల్లడించాడు. ఇటీవల జరిగిన ఎలిమినేటర్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌పై 29 బంతుల్లో 97 పరుగులతో వైభవ్ పెను విధ్వంసం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇవాళ(శుక్రవారం) క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌లో కూడా తన ఫామ్‌ను కొనసాగించాలని ఈ చిచ్చర పిడుగు ఉవ్విళ్లూరుతున్నాడు.

# స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్(2026)లో పోటీ చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను (ఎతినివబష్త్ర ఖష్త్రనీణజీబి) వెనక్కి రమ్మని చెప్పడం భావ్యం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అలానే డోపింగ్ టెస్టులకు వినేశ్ మిస్ అవ్వడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సెలబ్రిటీ హోదా ఉన్నంత మాత్రాన నిబంధనల మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది. ఒక అథ్లెట్ కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీయలేమని, అందుకే అర్హత పోటీలకు అనుమతి ఇస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈనెల 30, 31వ తేదీల్లో జరిగే సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ ఫొగాట్ పోటీ పడేందుకు అనుమతినిస్తూ ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను జారీచేసింది. దీనిపై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. 'వినేశ్ ఈ దేశాన్ని గర్వపడేలా చేశారు. ఇప్పటికే ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆమెకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ దశలో ఆమెను వెనక్కి వెళ్లమని చెప్పడం సరైన నిర్ణయం అనిపించుకోదు. ప్రస్తుతానికి ఈ విషయంలో మేం ఏం చేయలేం. ఆమె పోటీల్లో పాల్గొనవచ్చు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు డబ్ల్యూఎఫ్ఐ పిటిషన్‌పై వినేశ్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.



# సినిమా

## కొత్త స్ట్రాటజీ: పెద్దినే కాదు.. ఆ సినిమాలు కూడా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పెద్ది ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోంది. బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అయితే సినిమాను కేవలం మాస్ ఎలివేషన్స్, ఫైట్లకే పరిమితం కాకుండా స్ట్రాంగ్ ఎమోషనల్ డ్రామాతో రూపొందించారని క్లియర్ గా తెలుస్తోంది. స్పోర్ట్స్ ద్వారా గ్రామ ప్రజలను ఒక్కటి చేయడం, ఫ్యామిలీ ఎమోషన్స్ వంటి అంశాలతో తెరకెక్కించారని సమాచారం. అదే ఇప్పుడు టాలీవుడ్ దర్శకుల కొత్త స్ట్రాటజీగా మారినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం కేవలం స్టార్ హీరో ఇమేజ్ తోనే సినిమాలు వర్కౌట్ అవ్వడం లేదు. కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటేనే ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు. మంచి ఎమోషన్స్, హార్ట్ టచ్ చేసే కథలు ఉంటేనే సినిమాను ఆదరిస్తున్నారు. దీంతో దర్శకులు కూడా కొత్తగా ఆలోచిస్తూ మాస్ కమర్షియల్ ఫార్మాట్ లోనే ఎమోషన్స్ ను యాడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్ పెరిగిన తర్వాత అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే యూనివర్సల్ ఎమోషన్స్ పై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. అదే ఇప్పుడు దర్శకుల మెయిన్ స్ట్రాటజీగా మారింది. అయితే పెద్దినే కాదు.. ప్రస్తుతం పలువురు స్టార్ హీరోల రాబోయే సినిమాలను గమనిస్తే ఇదే ట్రెండ్ క్లియర్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మెగా 158 కూడా ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటోందని టాక్. శ్రీలంక బ్యాక్ డ్రాప్ లో సాగే చిత్రంలో చిరంజీవి పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నారని సమాచారం. అయితే మెయిన్ స్టోరీ లైన్ ఫాదర్ డాటర్ సెంటిమెంట్ అని తెలుస్తోంది. తండ్రీకూతుళ్ల మధ్య రిలేషన్ ను స్ట్రాంగ్ గా చూపించబోతున్నారట. ఇక నందమూరి బాలకృష్ణ- కొరటాల శివ కాంబినేషన్ లో తెరకెక్కనున్న ఔఃఐ 112 కూడా ఇదే దారిలో వెళ్తోంది. కొరటాల శివ సినిమాల్లో సోషల్ మెసేజ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎంత స్ట్రాంగ్ గా ఉంటాయో తెలిసిందే. ఆ సినిమాలో కూడా పవర్ ఫుల్ మాస్ యాక్షన్ తో పాటు గుండెల్ని తాకే ఫ్యామిలీ ఎమోషన్స్ కు పెద్దపీట వేసినట్లు సమాచారం. రవితేజ నటిస్తున్న ఇరుముడి సినిమా అయితే తండ్రీకూతుళ్ల ఎమోషన్స్ చుట్టూనే తిరుగుతుందని వినికిడి. దర్శకుడు శివ నిర్వాణ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా డిజైన్ చేసినట్లు టాక్. ఒక తండ్రి తన కుమార్తె కోసం చేసే పోరాటం ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేస్తుందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో సూర్య- వెంకీ అట్లూరి కాంబోలో రూపొందుతున్న విశ్వనాథ్ అండ్ సన్స్ కూడా ఫ్యామిలీ ఎమోషన్స్ తోనే తెరకెక్కుతోంది. సునీల్ అలా ఇప్పుడు అనేక మంది దర్శకుల ఆలోచన పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు మాస్ ఎలిమెంట్స్ చాలు అనుకునే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ప్రేక్షకులు కంటెంట్ ను చాలా జాగ్రత్తగా చూస్తున్నారు. కథలో స్ట్రాంగ్ ఎమోషన్స్ లేకపోతే ఎంత పెద్ద స్టార్ హీరో సినిమా అయినా కనెక్ట్ కావడం లేదు. అందుకే దర్శకులు కూడా కమర్షియల్ ఫార్మాట్ లోనే హార్ట్ టచింగ్ ఎమోషన్స్ ను యాడ్ చేస్తూ, ప్రేక్షకులతో ఎమోషనల్ కనెక్షన్ క్రియేట్ చేసే స్ట్రాటజీతో కథలను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తున్నారు. మరి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

## ఇంటి దొంగల పనేనంటూ దర్శకురాలి ఆవేదన!




బాలీవుడ్ దర్శకురాలు, నిర్మాత జోయా అఖ్తర్‌కు చెందిన ప్రొడక్షన్ హౌస్ కార్యాలయంలో ఊహించని షాక్ తగిలింది. ఆఫీస్ లోపల అత్యంత భద్రంగా దాచిన 66 హార్డ్ డిస్క్‌లు అకస్మాత్తుగా మాయమవ్వడం పరిశ్రమ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ప్రొడక్షన్ హౌస్‌కు గుండెకాయ లాంటి డేటా నిక్షిప్తమై ఉండే హార్డ్ డిస్క్‌లు ఇంత పెద్ద సంఖ్యలో చోరీకి గురికావడం బాలీవుడ్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ చోరీ ఘటనపై జోయా అఖ్తర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది బయటి వ్యక్తులు చేసిన పని కాదని కార్యాలయానికి చెందిన ఇంటి దొంగల పనే అయి ఉంటుందని బలంగా అనుమానిస్తున్నారు. డబ్బు కోసం మనుషులు ఎంతటి నీచానికైనా ఒడిగడతారని తాము నమ్మిన వారే ఇలాంటి నమ్మకద్రోహానికి పాల్పడటం బాధగా అనిపిస్తోందని విచారం వ్యక్తం చేశారు. చలనచిత్ర నిర్మాణ రంగంలో హార్డ్ డిస్క్ కోల్పోవడం అంటే వస్తువును కోల్పోవడం కాదు. అందులో కోట్ల రూపాయల విలువైన మేధో సంపత్తి దాగి ఉంటుంది. షూటింగ్ చేసిన ముడి ఫుటేజ్ , ఎడిటింగ్ వర్క్, గ్రాఫిక్స్ డేటా రాబోయే ప్రాజెక్టులకు సంబంధించిన స్క్రిప్ట్‌లు వంటి ఎంతో విలువైన సమాచారం ఆ 66 హార్డ్ డిస్క్‌లలో ఉండే అవకాశం ఉంది. ఈ భారీ నష్టం తో సదరు నిర్మాణ సంస్థకు చెందిన పలు ప్రాజెక్టుల పనులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో డేటా భద్రత ఒకటిగా మారింది. ఈ సంఘటన కేవలం జోయా అఖ్తర్ ఆఫీస్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బాలీవుడ్‌లోని అన్ని నిర్మాణ సంస్థల అంతర్గత భద్రతా లోపాలను ఎత్తిచూపుతోంది. నమ్మకమే పెట్టుబడిగా నడిచే సినీ రంగంలో సొంత సిబ్బందే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కోట్ల రూపాయల బడ్జెట్‌తో నిర్మించే చిత్రాల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఉదంతంపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు అందింది. సునీల్ కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు అక్కడ పనిచేసే ప్రస్తుత , పాత సిబ్బందిని పోలీసులు విచారిస్తున్నారు. అంతర్గత వ్యక్తుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున హార్డ్ డిస్క్‌లను కార్యాలయం నుండి తరలించడం సాధ్యం కాదు కాబట్టి త్వరలోనే ఈ నేరానికి పాల్పడిన సూత్రధారులు దొరుకుతారని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఆధునిక చలనచిత్ర పరిశ్రమ భౌతిక భద్రతతో పాటు డిజిటల్ డేటా భద్రతపై మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే క్లౌడ్ స్టోరేజ్ సాంకేతికతను ఉపయోగించడంతో పాటు, కార్యాలయాల్లో సిబ్బంది నియామకం మరియు యాక్సెస్ కంట్రోల్ విషయాల్లో కఠినమైన నిబంధనలను అమలు చేయాలి. అప్పుడే ఇలాంటి చోరీలకు ఆస్కారం ఉండదు.

## మెగా హీరోల సినిమాల్లో భక్తి సెంటిమెంట్.. పెద్దిలో మరింత పవర్‌ఫుల్‌గా!

తెలుగు సినీ పరిశ్రమలో మెగా కుటుంబానికి భక్తి భావనతో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా ఆంజనేయస్వామిపై మెగా ఫ్యామిలీకి ఉన్న భక్తి అనేక సందర్భాల్లో బయటపడింది. ఇప్పుడదే సెంటిమెంట్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై కనిపించబోతుండడం అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచుతోంది. రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న భారీ సినిమా పెద్దిలో హనుమాన్ రిఫరెన్స్‌తో కూడిన ఓ పవర్‌ఫుల్ సీక్వెన్స్ ఉండబోతుందన్న సమాచారం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ది సినిమాటోగ్రాఫర్ రత్నవేలు చేసిన కామెంట్స్ తో ఈ అంశంపై మరింత హైప్ ఏర్పడింది. ఇప్పటికే గ్రామీణ నేపథ్యంలో సాలిడ్ ఎమోషన్స్, మాస్ యాక్షన్, రూటెడ్ డ్రామాతో తెరకెక్కుతున్న పెద్దిపై భారీ




అంచనాలున్నాయి. అయితే ఇప్పుడు బయటకు వచ్చిన ఈ హనుమాన్ ఎపిసోడ్ సమాచారం సినిమాకు మరో స్పెషల్ ఎట్రాక్షన్ గా మారింది. మెగా కుటుంబం సినిమాల్లో దేవుడి సెంటిమెంట్ కొత్త విషయం కాదు. గతంలో చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో కూడా హనుమాన్ రిఫరెన్స్ కీలకంగా నిలిచింది. ఇప్పుడదే ఫీలింగ్‌ను మరింత భారీ స్థాయిలో పెద్దిలో ప్రెజెంట్ చేయబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఫాంటసీ మూవీ విశ్వంభరలో కూడా ఓ స్పెషల్ హనుమాన్ ఎపిసోడ్ ఉండబోతుందన్న వార్తలు ఇప్పటికే సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సోషియో ఫాంటసీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆధ్యాత్మిక అంశాలను భారీ విజువల్స్‌తో చూపించబోతున్నారని టాక్. ఇలా ఒకవైపు విశ్వంభర, మరోవైపు పెద్ది సినిమాల్లో హనుమాన్ సెంటిమెంట్ హైలైట్ అవుతుండటంతో మెగా ఫ్యామిలీ భక్తి కోణం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది. అభిమానులు కూడా దీనిని కేవలం సినిమా ఎలిమెంట్‌గా కాకుండా, మెగా హీరోల వ్యక్తిగత నమ్మకాల ప్రతిబింబంగా చూస్తున్నారు. ఇటీవలి కాలంలో తెలుగు సినిమాల్లో డివోషనల్ ఎలివేషన్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా మాస్ సీన్స్ లో భక్తి అంశాన్ని జోడిస్తే థియేటర్లలో వచ్చే రెస్పాన్స్ నెక్ట్స్ లెవెల్‌లో ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారు. పెద్దిలో కూడా అదే ఫార్ములాను బలంగా వాడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రత్నవేలు కెమెరా వర్క్, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్.. అన్నీ కలిసి ఈ హనుమాన్ సీక్వెన్స్‌ను సినిమాకే హైలైట్‌గా నిలబెట్టొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. థియేటర్లలో ఈ సీన్ కు ఫ్యాన్స్ నుంచి పూనకాల రియాక్షన్స్ రావడం ఖాయమనే కామెంట్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఎమోషన్స్‌ను మాస్ ఎలివేషన్స్‌తో మిక్స్ చేయడంలో తనదైన స్టైల్ కలిగిన డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు పెద్దిలో హనుమాన్ రిఫరెన్స్‌ను కథలో భాగంగా ఎలా మిళితం చేశారన్నది ఆసక్తికరంగా మారింది.



## చిరూ కోసం అమ్మతో టికెట్ తెప్పించుకున్న సునీల్.. ఎమోషనల్ స్టోరీ వైరల్!

తెలుగు సినీ పరిశ్రమలో కమెడియన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సునీల్ మరోసారి తన మాటలతో వార్తల్లో నిలిచారు. ఒకప్పుడు వరుస కామెడీ పాత్రలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్, తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్న విషయం తెలిసిందే. అయితే హీరోగా చేసిన సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో మళ్లీ కమెడియన్‌గా రీఎంట్రీ ఇచ్చిన ఆయన, అక్కడితో ఆగకుండా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతో కూడా కొత్త ఇమేజ్‌ను నిర్మించుకున్నారు. ప్రస్తుతం తెలుగు మాత్రమే కాకుండా తమిళం, మలయాళం వంటి భాషల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తున్నారు. పుష్ప సినిమా తర్వాత తన కెరీర్ పూర్తిగా కొత్త మలుపు తిరిగిందని సునీల్ వెల్లడించారు. పుష్ప తర్వాత తన లైఫ్ సర్ప్రైజింగ్ మోడ్‌లో పడిపోయిందని, ఇప్పుడు ఏ భాష నుంచి, ఎలాంటి పాత్ర వస్తుందో తనకు కూడా తెలియదంటూ అంటూ నవ్వుతూ చెప్పారు. జైలర్ లో తన పాత్ర చూసిన తర్వాత తమిళ ఇండస్ట్రీ నుంచి కూడా వరుస అవకాశాలు వస్తున్నాయని వెల్లడించారు. కేరళలో షూటింగ్‌కు వెళ్లినప్పుడు తనను తమిళ యాక్టర్ గా భావించి డైరెక్ట్ గా తమిళంలో సీన్ పేపర్లు ఇస్తున్నారని, భాష తెలియకపోయినా పాత్రలపై ఉన్న నమ్మకంతో దర్శకులు తనను ఎంపిక చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అన్ని భాషల నుంచి విభిన్నమైన పాత్రలు వస్తుండటంతో నటుడిగా కొత్త అనుభవాలను ఆస్వాదిస్తున్నానని సునీల్ తెలిపారు. తెలుగు ప్రేక్షకుల ప్రేమే తనను ఈ స్థాయికి తీసుకువ చ్చిందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కెరీర్‌లో కామెడీ, హీరోయిజం, విలనిజం ఇలా విభిన్న కోణాల్లో తనను తాను మార్చుకుంటూ వచ్చిన సునీల్, అసలు హైదరాబాద్‌కు వచ్చిన ఉద్దేశమే నెగిటివ్ రోల్స్ చేయడమని చెప్పడం ఆసక్తిని కలిగించింది. తనకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టమని చెప్పిన సునీల్, స్టెప్పులు వేయడం కంటే పాత్రలో నటించడం ఎక్కువ కంఫర్ట్‌గా అనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో సినిమాల్లో పాత్రలతో పాటు ప్రత్యేక ఐటెమ్‌లను జోడించేవారని, కానీ ఇప్పుడు ప్రేక్షకుల అభిరుచి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషల సినిమాలు



తెలుగులో డబ్ అవుతున్న తరుణంలో, మన తెలుగు సినిమాలు కూడా ప్రపంచవ్యాప్తంగా ఇతర భాషల్లో విడుదలవుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మార్పుతో నటులకు కూడా విస్తృత అవకాశాలు రావడంతో పాటూ ఆడియన్స్ కూడా కొత్తదనం కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. తాజాగా మలయాళ సినిమా కట్టలన్ ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొన్న సునీల్ తన సినీ ప్రయాణం, అభిమానాలు, కెరీర్ టర్నింగ్ పాయింట్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు ఎంతో మంది హీరోలతో కలిసి పనిచేసినా, మళ్లీ మళ్లీ కలిసి పని చేయాలని అనిపించే హీరో ఎవరని అడిగితే ఆయన వెంటనే చిరంజీవి పేరు చెప్పడం విశేషం. చిరంజీవి గారి సినిమా టికెట్ కోసం థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో తాను కూడా ఉండేవాడినని, అబ్బాయిలకు టికెట్లు ఇవ్వడం లేదని తన తల్లిని లైన్‌లో నిలబెట్టి టికెట్ తెప్పించుకున్న రోజులు ఉన్నాయని, ఆయన్ని చూసే తనకు డ్యాన్స్, యాక్టింగ్‌పై ఆసక్తి వచ్చిందని, ఆయన వల్లే తనకు ఈ జీవితం దొరికిందంటూ సునీల్ చెప్పారు.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com